E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక





తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 128 (కాంప్లిమెంటరీ కాపీ) 16-3 - 2024 పేజీలు : 14

Digital Edition

## ఎలక్టోరల్ బాండ్లతో గతంలో కంటే

# మెరుగైన వ్యవస్థ

ఎలక్టోరల్ బాండ్లపై దేశంలో ప్రస్తుతం పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఈ విషయంలో సుప్రీంకోర్టు కఠినమైన తీర్పును ఇచ్చిన సంగతి తెలిసిందే. అన్ని జాబితాలను బహిరంగపరచాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల తర్వాత, ఎన్నికల విరాళాలు ఇచ్చే కంపెనీల జాబితా, స్వీకరించే పార్టీల విరాళాల జాబితాను ఎన్నికల సంఘం బహిరంగపరిచింది.








## 20నుంచి ధర్మపురి బ్రహ్మోత్సవాలు

## సిఎం రేవంత్‌ను ఆహ్వానించిన పూజారులు

ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు జరుగుతన్నాయి. ఏటా ఉత్సవాలను అత్యంత వైభవంగా చేపడతారు. ఈ నెల 20 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత వస్తున్న ఉత్సవాలు కావడంతో స్థానిక నేతలు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. ఈ మేరకు సిఎంను ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించిన ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఉత్సవాలకు రావాలని కోరారు.

## కాళేశ్వరం కుంగుతుంటే రెండే పిల్లర్లు కూలాయంటావా



# సిఎఎ అమలను నిలిపివేయండి

## సుప్రీంలో పలువురు పిటిషన్లు

## 19న విచారణకు సుప్రీం అంగీకారం




కవిత ఫోన్లు, పీఏ ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఈడీ

కవితను అరెస్ట్ చేసిన ఈడీ అధికారులు

విమానంలో కవితను ఢిల్లీకి తరలించే అవకాశాలు

భారాస ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో శుక్రవారం మధ్యాహ్నం నుంచి బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలోని 8మంది అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏ ప్రాతిపదికన అరెస్టు చేస్తారంటూ ఈడీ అధికారులను కవిత ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కవిత నివాసం వద్దకు భారాస కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కేంద్ర ప్రభుత్వం, ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కవితను ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పలేదని భారాస లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, ఎన్నికల ముందు అరెస్టులు ఏంటని ప్రశ్నించారు.దీనిపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. అరెస్టు విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పలువురు భారాస నేతలు కవిత నివాసం వద్దకు చేరుకున్నారు.

# ఈసారి కేరళలో రెండంకెల సీట్లు గెలుచుకుంటాం

ఆశాభావం వ్యక్తం చేసిన ప్రధాని మోడీ



# తెలంగాణలో రోడ్ల నిర్మాణానికి కేంద్రం రూ.850 కోట్లు మంజూరు

బండి సంజయ్ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ.107 కోట్లు విడుదల

ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీకి ధన్యవాదాలు తెలిపిన బండి సంజయ్

గత సర్కార్ సహకరిస్తే అధిక నిధులొచ్చేవన్న సంజయ్

సహకరించిన రేవంత్ ప్రభుత్వానికి థ్యాంక్స్ చెప్పిన బండి



# నేడు మోగనున్న ఎన్నికల నగారా

షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం

నేటి మధ్యాహ్నం మీడియా సమావేశంలో ప్రకటన

షెడ్యూల్ వివరాలను వెల్లడించనున్న ఎన్నికల కమిషనర్లు




## ఎన్నికల ముందు బిజెపి హైడ్రామా

మూడు ఎంపి సీట్లు గెలవాలన్న ప్లాన్

కవిత అరెస్ట్‌పై కోమటిరెడ్డి వ్యాఖ్యలు



## కవిత అరెస్ట్ - ఈడీ అధికారులతో కేటీఆర్ వాగ్వాదం

ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్ట్ సరికాదు

ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను ప్రశ్నించిన కేటీఆర్

## నూతన వధువును ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర మండలం రాయపట్నం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొళ్ళఉద్దండయ్య నాగేంద్రమ్మ కుమార్తె .సత్యవతి ,ప్రతానా కార్యక్రమానికి హాజరై నూతన వధువు నీ ఆశీర్వదిస్తున్న మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. బొమ్మ కంటి హరిబాబు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి గాంధీ పద%శీ% మండల అధ్యక్షులు బోడెపూడి గోపీనాథ్. సొసైటీ డైరెక్టర్ పత్తేపరపు సంగయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు. నిడమానూరి వంశీ. పులి బండ్ల చిట్టిబాబు. చెరుకూరి నాగార్జున. అల్లడి గోపాలరావు. ఆదిమూలం శ్రీనివాస్. పగిడిపల్లి డేవిడ్. అంబర్పేట రామారావు. సంపసాల రామకృష్ణ కోట డేవిడ్. మైలవరపు చక్రి తదితరులు పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించినారు.

## పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం

కమలనెహ్రూ ప్రాంతీయ ఆసుపత్రి హిల్ కాలనీ నందు

పెద్దవూర మండలం,పొట్టే వాని తండా వాస్తవ్యులు జిల్లా బి.ఆర్.యస్ పార్టీ నాయకులు

ముడావత్ శివాజీ నాయక్ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన

నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి

శివాజీ నాయక్ మృతి పట్ల శాసన మండలి సభ్యులు దిగ్భ్రాంతికి గురయ్యారు.వారి మృతి బాధాకరం అని,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎమ్మెల్సీతో పాటు.తిరుమలగిరి సాగర్ మండల యం.పి.పి భగవాన్ నాయక్,నంది కొండ మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్స్,మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గిరిజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అల్వీనా ఫౌండేషన్ అధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు



ప్రజా గొంతుక న్యూస్/షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం/హాలియా

నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలో అల్విన ఫౌండేషన్ ద్వారా నిర్వహించబడిన చలివేంద్రాలు,ఏర్పాటు చేయడం జరిగింది.దీనికి ముఖ్య అతిధులుగా, హాలియా సి ఐ జనార్ధన్ చేతుల మీదుగా, ప్రారంభించడం జరిగింది,

సి ఐ మాట్లాడుతు, ఇలాంటి,సేవా కార్యక్రమాలలో భాగ స్వాములు అయినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఇలాంటి మంచి కార్య క్రమాలు మరెన్నో చేయాలని అభినందించారు.అల్విన ఫౌండేషన్, చలివేంద్రం ఏర్పాటుకై గోట్టెముక్కల నరేష్ (గోల్డ్) తన వంతు సాయంగా,10,000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఇలాంటి కార్యక్రమాలలో ఎల్లప్పుడు తాను సహాయ పడతానని తెలిపారు.ఫౌండేషన్ ఛైర్మెన్ బహదూర్ షా మాట్లాడుతు వడ దెబ్బ తలగకుండా,వారి ఆరోగ్య పరిరక్షణ కై చలివేంద్రాన్ని ఏర్పాటు చేసున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమనికి వచ్చిన ఫౌండేషన్ సభ్యులకి, ముఖ్య అతిధులకి ధన్యవాదాలు పాల్గొన్నా తెలిపారు.

## వలిగొండలో కాన్సీరామ్ జయంతి

యాదాద్రి భువనగిరి మార్చి 15 వలిగొండ. ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సిరాం 90వ. జయంతిని.బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్. సామాజిక కార్యకర్తసంగిశెట్టి క్రిస్టఫర్. మాల మహానాడు అధ్యక్షులు. నీలం నరేందర్. బద్దుల ప్రశాంత్. చుక్క మణికంఠ. ఉద్యమకారుల ఫోరం నాయకులు మంటి లింగయ్య. తదితరులు పాల్గొన్నారు

# కోణార్క్ రైల్లో 9 కిలోల గంజాయి పట్టివేత

## గంజాయి పై కఠిన చర్యలు తీసుకుంటాం.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర ఎక్సైజ్ సీఐ జంపాల రామ్మూర్తి వెల్లడి.

మధిర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్ లో భువనేశ్వర్ నుండి ముంబై వెళ్లే కోణార్క్ ఎక్స్ప్రెస్ లో 9 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు మధిర ఎక్సైజ్ సీఐ జంపాల రామ్మూర్తి తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు వివరాలు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు రైల్వే జిఆర్పి పోలీసులతో కలిసి కోణార్క్ రైలులో తనిఖీలు నిర్వహించగా, ప్యాకెట్లు గా ఏర్పాటుచేసి తరలిస్తున్న బ్యాగులను గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. సరుకు సంబంధించిన నిందితులు ఎవరిని గుర్తించడం జరగలేదని తెలిపారు. నిషేధిత మత్తుపదార్థాలు గంజాయి తదితర వస్తువుల సరఫరా వినియోగంపై కఠినంగా వ్యవహరించనున్నామని ప్రజలు వీటిపై తమకు తెలిసిన సమాచారాన్ని తమకు అందించి గంజాయి రహిత ప్రాంతంగా మధిర సర్కిల్ గుర్తించే చర్యల్లో తోడ్పాటున%శీ%దించాలని కోరారు. గంజాయి స్వాధీనం చేసుకున్న టీం లో ఎక్సైజ్ ఎస్సై సి జనార్దన్ రెడ్డి, ముస్తఫా



గోపి రజాక్, నాగరాజు తదితరులు ఉన్నారని సిఐ తెలిపారు.

# మల్టీ పర్పస్ ఉద్యోగుల అవస్థలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

వేతనాలు అందక ఇబ్బందులు.

పంచాయతీలలో జీతాలు లేక ఐదు నెలలుగా పడిగాపులు.

రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు వారివి గ్రామపంచాయతీలలో మల్టీ పర్పస్ వర్కర్ల నియామకాలు జరిగిన క్రమంలో భవిష్యత్తుపై గంపడాశలతో ఆ విధులలో చేరారు. శ్రమ ఎక్కువైనా జీతం తక్కువైనా భద్రత ఉంటుందన్న భావంతో ముందుకు సాగుతున్నారు కానీ గత ఐదు నెలలుగా మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. అనేక రకమైన ఇబ్బందులు పడుతున్నారు.

"జీతాల కోసం ఇంకెన్నాళ్లు ఈ ఎదురు చూపులు" గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న వర్కర్లకు ఎఫ్ ఎఫ్ ఎస్, ఎస్ యఫ్ ఎస్ ద్వారా వచ్చే నిధుల నుంచి జీతాలను చెల్లించేవారు అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచి పంచాయతీలకు నిధులు విడుదల కాకపోవటంతో వీరికి జీతాలు చెల్లించడంలో సమస్య నెలకొంది. ఇంటి పన్నులు మరియు నీటి పన్నులు పూర్తిస్థాయిలో వసూలు కాకపోవడం వలన పంచాయతీలకు ప్రస్తుతం ఎటువంటి ఆదాయం రావడం లేదని సమాచారం. దీంతో స్థానిక వనరుల ద్వారా కూడా వీరికి వేతనాలు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లా వ్యాప్తంగా 580 పంచాయతీలు ఉండగా దాదాపు 12,000 మంది మల్టీపర్పస్ వర్కర్లు పనిచేస్తున్నారు. మీరు ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో అన్ని రకాల పారిశుధ్య పనులు నిర్వహించాల్సి ఉంటుంది. డ్రైనేజీల్లో పేర్కొన్న చెత్తను తొలగించే పనులనుంచి ఇంటికి మంచినీరు సరఫరా చేసే వరకు అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్నారు వీరికి నెలకు 9500 వేతనం ఇస్తుండగా అది



కూడా సకాలంలో ఇవ్వనందున వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. అప్పులు పుట్టక చేసే విధులు మానుకోలేక కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితిలో వారు కొట్టుమిట్టాడుతున్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులకు పలుమార్లు వేతనాల విడుదల కొరకు విన్నపాలు చేసిన తమ గూడు ఆలకించే నాధుడే లేడని తమ పరిస్థితి చాలా దుర్భరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఖమ్మం నగరంలోని మార్బల్ హమాలీల వెతనాలు పెంచాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ ఇరుగు పుల్లారావు


ఖమ్మం నగరంలోని సుమారు 150 మంది మార్బుల్ అమాలీలు వివిధ షాపుల్లో పనిచేస్తున్నారు గతంలో వేతన ఒప్పందం ప్రకారం ఏప్రిల్ రెండో తారీకు నాటికి ముగుస్తున్నది ఈరోజు దేశంలో నిత్యవసర వస్తువు ధరలు విపరీతంగా పెరుగుతున్నది ఖమ్మం నగరంలో అద్దె ఇంట్లో ఉంటున్నటువంటి కార్మికులకు కిరాయి లు పెరిగినవి ఈ పెరుగుతున్న ధరలు కనుగుణంగా కార్మికులు వేతనాలు పెంచాలని కార్మికులకు భద్రత సౌకర్యాలు కల్పించాలని ప్రమాదవశాత్తు కార్మికులకు గాయాలైనట్లు ఐతే యాజమాన్యం స్పందించి వైద్య ఖర్చులు భరాయించాలని కార్మికులకు యాజమాన్యానికి సత్సంబంధాల కోసం యాజమాన్యం లు కృషిచేయలని తెలంగాణా ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస అన్నారు.

నగరంలోని పీజీ కళాశాలలో హమాలీల జనరల్ బాడీ లో పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల మంది హమాలీలు వివిధ రంగంలో పనిచేస్తున్నారు వారికి ఎలాంటి షట్టబద్ధమైనటువంటి హక్కులు లేవు కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అమలులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారికి ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వం స్పందించి వారి ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించాలని



నగరంలో ఉన్నటువంటి మార్బుల్ అమాలి అసోసియేషన్ వారు కూడా చొరవ తీసుకొని హమాలీలను చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వారన్నారు ఈ జనరల్ బాడీ కార్యక్రమంలో కె తిరుపయ్య దాసు నాగరాజు సతీష్ శోభన్ జయరాజు రంజాన్ కృష్ణ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా గోశాలకు గ్రాసం వితరణ.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో గల శ్రీ ధర్మశాస్త్ర గోశాల లోని గోవులకు గ్రాసం నిమిత్తం సుల్తానాబాద్ వాస్తవ్యులు, వాసాలశ్రీలత శ్రీను కుమారుడువాసాల సాయి మాధవ పుట్టినరోజు సందర్భంగా గోవుల కు 50/- కేజీల దాన అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుమార్తె వాసాల శ్రీవాణి గోశాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య, బండారి భాగ్యలక్ష్మి, ఎనగందుల శివకృష్ణ, జాకీ రమేష్, నూక రామదాస్, గుండా రవీందర్ పాల్గొన్నారు. దాతకు గోశాల ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మండల అధ్యక్షుడు



**-ముద్దసాని సురేష్**

పెద్దవంగర మార్చ్ 15(ప్రజా గొంతుక )

పెద్దవంగర మండలం పోచారం గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్.ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి కి నోచుకోలేదని, నీర్లక్షపు పాలన చేసి ప్రజలను మోసం చేసారని ఆరోపించారు, మండలం లో అన్ని గ్రామాలను ఆదార్శ గ్రామలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు,ఎవరెన్ని చెప్పిన ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి,మండల ఎస్టి సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కాలేరు కర్ణాకర్,పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు,పోచారం గ్రామ శాఖ అధ్యక్షులు మద్దెల యాకన్న, మాజీ ఎంపీపీ బానోత్ వెంకన్న,మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం

**ఈనెల 18 నుండి ఏప్రిల్.రెండో తేదీ వరకు**
**సందేహాలు ఉంటే. హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయండి**
**మంచిర్యాల.జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల.జిల్లాలో ఈ నెల 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 9.30 గం౹౹ల నుండి మధ్యాహ్నం 12.30 గం౹౹ల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, 9 వేల 637 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు అధికారులు, అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని, ప్రశ్నాపత్రాలు, జవాబుపత్రాల తరలింపుకు బందోబస్తు ఏర్పాట్లతో పాటు పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్కు తావు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ను ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఉదయం 9 గం౹౹ల లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, హాల్టిక్కెట్లను ఆన్లైన్లో %ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖఖు.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని, వార్షిక పరీక్షల విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్లైన్ నం.7032463114లో సంప్రదించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. ద్వారా సమయానుకూలంగా బస్సులు నడిపించడం జరుగుతుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యవసర సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించడం జరుగదని తెలిపారు.

# రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక...

ప్రజాగొంతుక/ జమ్మికుంట టౌన్,హుజురాబాద్:

రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు జరిగింది. పాత కార్యవర్గం యొక్క కాల పరిమితి ముగిసినందున, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడుగా దాసరి రాజేశ్వరరావు, కార్యదర్శిగా మొహమ్మద్ మొయినుద్దీన్, కార్యనిర్వాహక అధ్యక్షుని గా టీ వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శిగా శీలం మల్లేశం, సహాయ కార్యదర్శులుగా ఏం పరశురాములు, జి మొగిలి, బి సమ్మయ్య, డి సారంగపాణి, ఎస్ రామచందర్, ఎస్ రాజయ్య కోశాధికారిగా బి విద్యాసాగర్ సహాయ కోశాధికారిగా ఎండి ఖాదర్ ఖాన్ గౌరవ సలహాదారులుగా జి చంద్రయ్య, పి మాణిక్యాలరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో దాదాపు 80 మంది సభ్యులు హాజరైనారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దాసరి రాజేశ్వరరావు మాట్లాడుతూ రైల్వే పెన్షనర్స్ అందరికీ అందుబాటులో ఉంటానని, వారికి కావలసిన మౌలిక సదుపాయాలు, బ్యాంక్ కార్యకలాపాలు గాని రైల్వే ఆసుపత్రిలో వైద్య సేవల విషయంలో గానీ తాను అందుబాటులో ఉండి సభ్యులందరికీ సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఈ సందర్భంగా సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



# బీసీ కార్పొరేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

**ఒక్కొక్క కార్పొరేషన్ కు 2000 కోట్లు కేటాయించాలి**
**బీసీ ఐక్య వేదిక నాయకుల డిమాండ్**

ప్రజా గొంతుక న్యూస్ శుక్రవారం మంచిర్యాల పట్టణం.జన్మభూమి నగర్ లో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 8 బీసీ కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటుపై మంత్రివర్గంలో తీర్మానం చేయడానికి బిసి హక్కుల పోరాట సమితిగా స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నాం, అనేక సంవత్సరాలుగా ఈ యొక్క కులాలు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని చేస్తున్న పోరాట ఫలితంగానే ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటుకు పూనుకున్నది ఇది పూర్తిగా బీసీల విజయంగా భావిస్తున్నాం కేవలం కార్పొరేషన్లను ఏర్పాటుచేసి చేతులు దులుపుకోవడం కాదు ఈ యొక్క కార్పొరేషన్లకు చట్టబద్ధత కల్పించాలి పాలకమండలి ఏర్పాటు చేయాలి ఒక్కొక్క కార్పొరేషన్ కు 2000 కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం బీసీలు ఇదే ఐక్యతతో రాబోయే రోజులలో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ కాంట్రాక్ట్ పారిశ్రామిక రంగాలలో పంచాయతీ నుండి పార్లమెంటు దాకా రిజర్వేషన్ల సాదనే లక్ష్యంగా ఉద్యమాలు చేయాలని బీసీ సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నాం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రాజ్యాధికారంలో వాటా ప్రకటించాలని కోరుతున్నాం.



బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకన్న, జైపాల్ సింగ్, కట్కూరి శ్రీనివాస్, చింతల తిరుపతి, దుర్గే దీపాంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 16 కార్పొరేషన్లు ఏర్పాటు హర్షణియం షామీర్పేట్ ప్రకాష్ రావు

ప్రజా గొంతుక / ధుందిగాల్ మండలం/ మేడ్చల్ జిల్లా/ ప్రతినిధి వినోద్ కుమార్

16 కార్పొరేషన్లు ఏర్పాటు చరిత్రాత్మక నిర్ణయం, ఇందిరమ్మ స్ఫూర్తి పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం, మంత్రిమండలి లో 16 కార్పొరేషన్లు ప్రకటించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ గ్రామం చౌరస్తాలోని ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షామీర్పేట్ ప్రకాష్ రావు వారితోపాటు మల్లంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరారపు కృష్ణ, గాండ్ల శ్రీనివాస్, వంశీకృష్ణ రెడ్డి, విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, రాము, కమ్మరి రాకేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ 16 కార్పొరేషన్లు ఏర్పడడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అదేవిధంగా మిగతా శాసనసభ మంత్రి మండలి లో ఉన్న మంత్రులందరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలియజేశారు.



# ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడ కలిసాం

## 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//మార్చ్15 చిక్కిరి. శ్రీకాంత్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో హై స్కూల్ హెడ్మాస్టర్ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు పలకడం జరిగింది పాఠశాలలో 10 సంవత్సరాలు వాళ్లతో కలిసి ఉన్నందుకు మాకు చాలా సంతోషకరంగా ఉంది అంటున్న విద్యార్థులు ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడ కలవడం అనేది చరిత్రలో రాసి పెట్టుకోవాల్సిన విషయం మనము ఎప్పటికీ కూడా ఈ చిన్ననాటి స్నేహాన్ని మర్చిపోలేని విధంగా ఉంటుంది అని పదో తరగతి విద్యార్థులు తెలియజేయడం జరిగింది

హై స్కూల్ హెడ్ మాస్టర్ మాట్లాడుతూ... పదో తరగతి పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఇష్టపడి చదివితే ఘనవిజయం సాధిస్తారు మన పెద్దపులి నాగారం గ్రామాన్ని మండలంలోని నెంబర్ వన్ స్థానంలోకి తీసుకురావాలని కోరారు అనంతరం




విద్యార్థినీ విద్యార్థులు హై స్కూల్ హెడ్ మాస్టర్ అయినటువంటి వెంకటేష్ సార్ కి పదో తరగతి విద్యార్థులు మేము తప్పకుండా ఘన విజయాన్ని సాధిస్తాం అని తెలియజేయడం జరిగింది ఆ మాటలు విన్న ప్రధానోపాధ్యాయుడు చాలా సంతోషకరం వ్యక్తం చేశాడు ఈ యొక్క కార్యక్రమంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు మరియు పదో తరగతి విద్యార్థులు టీచర్స్ ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కాన్సిరాం 90వ జయంతి ఉత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం కేంద్రంలో శుక్రవారం రోజున బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సిరాం 90 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మండల అధ్యక్షులు ఎర్ర దానయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మస్కునరసింహా,మరియు మునుగోడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ నియోజకవర్గ మహిళా కన్వీనర్ కత్తుల పద్మ మున్సిపల్ అధ్యక్షులు సుక్క లింగుస్వామి మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ కత్తుల నరసింహా మండల వైస్ ప్రెసిడెంట్ మాద రమేష్,మండల నాయకులు తూర్పంటి రాములు సుక్క బుగ్గ రాములు బెల్లి మల్లయ్య యాదవ్,పులిగిల్ల లింగుస్వామి, మస్కుఉదయ్ కిరణ్,తగరం నితీశ్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేశారు.


## పీపల్ పహాడ్ గ్రామంలో బేటిబచావో భేటిపడావో కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

జిల్లా వయోవృద్ధుల శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ,భేటిబచావో భేటిపడా వో కార్యక్రమం చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామం,కొయ్యలగూడెం గ్రామ సెక్టార్ ,సూపర్వైజర్ సువర్ణ ఆధ్వర్యంలో పోషణపక్వాడాలో బాగంగాగర్భిణీలకు,బాలింతలకు, ఏఎన్సి చెకప్ లువేయిరోజుల ప్రాముఖ్యత పోషణ, మిల్లేట్స్ గూర్చి ఆడపిల్లల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.ఇందులో పాల్గొన్నవారు అంగన్వాడీ టీచర్స్ బి విజయలక్ష్మి,జి అనురాధ,అంగన్వాడి ఆయాలుజానకి,కళమ్మ,గర్భిణీ ,బాలింతలు పిల్లల తల్లులు,పిల్లలు కిశోర్ బాలికలు హాజరైనారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన డా.కోట రాంబాబు....





ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం రాయపట్నం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోళ్ళ ఉద్ధండయ్య కుమార్తె వివాహ ప్రధాన వేడుకకు హాజరై నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.బోనకల్ మండలం రావినూతల గ్రామంలో తాళ్లూరి వెంకటేశ్వర్లు మనుమడు అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో బంధం తిరుపతిరావు, రాములు నాయక్, ఎలియేలు, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాయలగండి దేవాలయాన్ని దర్శించుకున్న చెన్నయ్య



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

పదరా మండలం రాయలగండి గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య దర్శించుకున్నారు. నాయకులతో కలిసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్యను శాలువతో సన్మానించారు. అనంతరం అక్కడ విలేకరులతో మాట్లాడుతూ రాయలగండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవాలయం ను ప్రభుత్వం మరిన్ని వసతులతో ఏర్పాటుచేసి అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత మాలలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ను మాల మహానాడు స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాసరయ్య, కుంద మల్లికార్జున్,నరహరి,బాబు, సుబ్బదాసు, బాల కుమార్, ఆనంద్,రమేష్,వెంకటేశ్వర్లు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఉసురు తగిలి బి ఆర్ ఎస్ నామరూప లేకుండా పోతుంది

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చ్ 15 . ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమకారుల అమరుల ఉసురు తగిలి నామరూప లేకుండా పోతుందని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు.. సంగిశెట్టి..క్రిస్టఫర్ అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలో.విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనేక త్యాగాలతోటి బలిదానాలతోటి రాష్ట్రాన్ని సాధిస్తే గత పది సంవత్సరాల కాలంలో అమరుల కుటుంబాలను ఉద్యమకారులను ఊసే.లేకుండా చేసిన. కెసిఆర్ బలిదానాల త్యాగాల ఉసురు ఊరికే పోదని చరిత్ర చెప్పిన సత్యమని ఆయన అన్నారు ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన అన్నారు అయ్యిందేమో అయ్యింది ఇప్పటికైనా కేసీఆర్ అమరుల కుటుంబాలను ఉద్యమకారులను గుర్తిస్తామని అని చెప్పడంలో ఎందుకు వేనకంజ వేస్తున్నారని ఆయన అన్నారు. ఉద్యమకారుల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వందకు వందశాతం పేద ప్రజలకు న్యాయం చేస్తున్నదనే నమ్మకం ఉన్నదని అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీకి సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ విమర్శలు చేయడం బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో యాదగిరి జనార్ధన్ హర్షవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పొత్తు ఖరారు..
# బీస్పీకి రెండు సీట్లు కేటాయించిన కేసీఆర్

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు ఖరారు అయింది. పొత్తులో భాగంగా బీఆర్ఎస్ 15 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తుండగా.బీఎస్పీకి రెండు సీట్లు కేటాయించింది. హైదరాబాద్, నాగర్ కర్నూలు నియోజకవర్గాల్లో బీఎస్పీ అభ్యర్థులు పోటీ చేయనున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందే. రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న ఆ పార్టీని ప్రజలు ఓడించారు.దీంతో పార్లమెంట్ ఎన్నికల్లోనైనా సత్తా చాటాలని భావిస్తోంది. మొత్తం 17 స్థానాలకు గాను మెజార్టీ స్థానాలు దక్కించుకోవాలని వ్యూహాలు రచిస్తోంది. అందులో భాగంగా బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీతో పొత్తుకు ఓకే చెప్పింది. వారం రోజుల క్రితమే ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కుదరగా.. సీట్ల షేరింగ్‌పై ఇవాళ క్లారిటీ ఇచ్చారు. నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది.

## నిత్య అన్నదాన సత్రానికి 25 క్వింటాళ్ల బియ్యం వితరణ



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి ఐ టి సి పి ఎస్ పి డి యాజమాన్యం 25 క్వింటాళ్ల బియ్యాన్ని వితరణగా అందజేశారు. వచ్చేనెల ఏప్రిల్ 17 తారీకు శ్రీరామనవమి, 18 వ తారీకు పట్టాభిషేకాన్ని పురస్కరించుకొని బియ్యాన్ని వితరణగా అందజేసినట్లు ఐ టి సి పి ఎస్ పి డి యూనిట్ బాధ్యులు చంగల్ రావు తెలిపారు. దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఐటీసీ యాజమాన్యం ప్రతి సంవత్సరం దేవస్థానానికి బియ్యాన్ని అందజేస్తున్నట్లు, అదేవిధంగా దేవస్థానానికి పలు విధాలుగా ఐటీసీ యాజమాన్యం సహాయ సహకారాలు అందజేస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐటిసి ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, దేవస్థానం ఏఈఓ శ్రావణ్ కుమార్ తదితరులు .

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి.

కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భీమయ్య
కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం హరిజన వాడలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భీమయ్య,బక్కని రాములు, మాజీ వార్డు మెంబర్ మోత్కూర్ వెంకటయ్య,ఆనందం ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ఎస్సి కాలనిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామాలలో సీసీ రోడ్లు వేసి గ్రామ ప్రజల కళ్ళలో వెలుగులు నింపాలని ఈ సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినారని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కొనియాడారు. గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతొ ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలను తెలుకొని వాటిని పరిష్కరించడం ప్రజా ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య,వెంకటయ్య,నక్క నర్సిములు,బసయ్య,అనంతయ్య, కృష్ణయ్య,మొగులయ్య,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,గ్రామ యువజన సంఘం సభ్యులు,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర

ప్రజా గొంతుక గద్వాల టౌన్.............



కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరుచుటకై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలోని గద్వాల అంబేద్కర్ చౌక్ నుంచి జమ్ములమ్మ దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది.

ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సరిత తిరుపతయ్య, ఎఐసిసి కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు ఎస్. ఎ. సంపత్ కుమార్ లుఈ పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. రేవంత్ అన్నకు మద్దతుగా ప్రజాపాలనకు అండగా అనే కార్యక్రమంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గద్వాల పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి జమ్మిచేడు జమ్మలమ్మ ఆలయం వరకు పాదయాత్రను చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, ఓ బి సి జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, మధుసూదన్ బాబు, ఎం. ఏ . ఇసాక్, లత్తిపురం వెంకట్రాంరెడ్డి, రామలింగేశ్వర కాంల్లే, ఎల్లప్ప ,నాగేంద్ర యాదవ్ ,డిటిడిసి నర్సింలు, భాస్కర్ యాదవ్ ,జమ్మిచెడ్ సురేష్ ,ఆనంద్ ,తిమోతి, నాగరాజు ,గోన్పాడు శ్రీనివాస్ గౌడ్ ,రాజశేఖర్ రెడ్డి ,మహమ్మద్ ,టీఎన్ఆర్ జగదీష్, మనోజ్ ,జయకృష్ణ, నర్సింలు, రాము యాదవ్, ఆనంద్ గౌడ్, అంజి ,రాము యాదవ్ ,ఆయా మండల గ్రామ పట్టణ

## పసుపు కుంకుమతో గుప్త నిధుల కోసం తవ్వకాలు



మూఢనమ్మకాలను ఇంకా నమ్ముతున్న ప్రజలు
కుల్కచర్ల ఎస్ఐ. అన్వేష్ రెడ్డి
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

**వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో**

తేదీ 14.03.24 నాడు మధ్యాహ్నం 1 గం" ల ప్రాంతంలో స్థానిక పోలీసులు అంజిలయ్య పీసీ 5597 లక్ష్మణ్ గస్తీ ర్వహిస్తుండగా గ్రామ పంచాయతీ దగ్గర ఒక ఇంట్లో నుండి తవ్వకాల శబ్దం రాగ వెళ్లి చూడగ అక్కడ వడ్ల అనంతయ్య తండ్రి పాపయ్య, వయస్సు:55 వారి ఇంట్లో తను దగ్గర ఉండి సుదర్శన్ చారీ,రాము చారీ, శివ, కప్పెర శ్రీనివాస్, దేవరకొండ అర్జున్ లతో కలిసి ఇంట్లో పసుపు కుంకుమ పువ్వులు పెట్టుకొని తవ్వకాలు చేస్తున్నారు. అట్టి వ్యక్తులని పోలీస్ స్టేషన్ కు తీసుకుని వచ్చి విచారణ చేయగా గుప్త నిధుల కోసం తవ్వకాలు చేస్తున్నారనీ తెలియగ వారిపైనా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ.అన్వేష్ రెడ్డి తెలిపారు.

## మర్రిగూడ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షునిగా రామదాసు శ్రీనివాస్

ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ



మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామానికి చెందిన రామదాసు శ్రీనివాస్ ను మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రామదాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను,అలాగే చేసిన పని తనాన్ని గుర్తించి నాకు మరలా రెండోసారి అధ్యక్ష పదవి కట్టబెట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమములో మర్రిగూడ మండల మాజీ జడ్పిటిసి మేతరి యాదయ్య, రాంరెడ్డిపల్లి ఎంపీటీసీ రవీందర్ రావు, లెంకలపల్లి ఎంపీటీసీ శ్రీశైలం, నాంపురం మాజీ సర్పంచ్ కంచుకుంట్ల సంపత్, మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకట పేట బాలయ్య, కల్లెం జైపాల్ రెడ్డి, జమ్ముల వెంకటేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, నక్క తిరుపతయ్య, రావుల రాములు, మాధగోని శ్రీనివాస్ గౌడ్, మేతరి శంకర్, వనపర్తి యాదయ్య, శిరిపంగి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలంలో న్యాయకళాశాల ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



భద్రాచలంలో న్యాయకళాశాల ఏర్పాటు చేయాలని ఐ. టి . డి.ఏ కార్యాలయం ముందు గోండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం జి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ., ఏజెన్సీకి నడిబొడ్డున ఉన్న భద్రాచలం లో సోయం గంగులు పేరుతో న్యాయ కళాశాల ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో సోయం గంగులు ఆదివాసీల పక్షాన ఎనలేని పోరాటాలు కొనసాగించారని కొనియాడారు. భద్రాచలంలో లా కాలేజీ ని ఏర్పాటు చేసేంతవరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు . ఈ నేపథ్యంలో జూన్ మొదటి వారంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఇందిరాపార్క్ లో ధర్నా కార్యక్రమం ఉంటుందని, ఈ ధర్నాకి ఆదివాసి ఉద్యోగులు, మేధావులు, నిరుద్యోగులు , విద్యార్థులు, ఉద్యమ నాయకులు సంఘీభావం తెలుపుతూ.. ఉద్యమానికి బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో కోంద్రు సుధారాణి, శీలం దుర్గ, పెనుబల్లి మంజు,గుండు రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఆకల వర్షానికి కూలిపోయిన ఇల్లు..!

ఏళ్ళు గడుస్తున్నా అందని పరిహారం.
..ఎదురు చూస్తున్న బాధితులు...

ప్రజా గొంతుక/ జనగామ






జనగామ పట్టణంలో 12వ వార్డు వీవర్స్ కాలనీలో గత కాల సంవత్సరం అకాల వర్షం కారణంగా ఇల్లు కూలి మగ్గం సంబంధించిన పనిముట్లు ధ్వంసం అయ్యాయి.ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబం బత్తిని చంద్రమౌళి భార్య కమలమ్మ పిల్లలు ఉమేష్ ఉదయ్ కూతురు హేమలత వెంటనే అప్రమత్తమై ప్రాణాలు కాపాడుకున్నారు.కానీ

కొద్దిసేపటికి ఇంటి కప్పు కూలడంతో వస్తువులు పూర్తిగా ధ్వంసం కావడంతో సమాచారం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ గుర్రం నాగరాజు అధికారులకు మీడియా వారికి సమాచారం ఇయ్యగా వార్త ప్రచురణ జరిగింది.అధికారులు సైతం పంచనామ చేసుకొని వెళ్లారు..కానీ అందని ద్రాక్షగా ఇతనికి సుమారు రెండు సంవత్సరాల నుండి ఆర్థిక సాయం అందలేదని బోరున విలపించారు..చేనేత వృత్తిని నమ్ముకున్న బత్తిని చంద్రమౌళి ఇప్పుడు చేసుకుందామంటే పని లేక కుటుంబ పోషణ ఇబ్బందులుఎదుర్కొంటున్నానని కంటతడి పెట్టారు.. ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు లేదా జిల్లా కలెక్టర్ చేనేతవృత్తినే నమ్ముకున్న అతనికి ఆర్థిక సాయం అందజేయాలని వారు వారి కుటుంబ సభ్యులు స్థానిక వార్డు ప్రజలు స్థానిక కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు కోరారు...

# వలిగొండలో అభివృద్ధి పనులు





## ఎమ్మెల్యే. కుంభం. అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 15 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే కుంభము.అనిల్ కుమార్ రెడ్డిఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం నుండి గ్రామంలోపలికి వెళ్లే రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలే కానీ అభివృద్ధి పనులు కానీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటున్నదని ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన అన్నారు అలాగే గోకారం గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ జడ్పిటిసి వాకిటి.పద్మా అనంతరెడ్డి. వైస్ ఎంపీపీ బాతా రాజ్ ఉమా బాల నరసింహ. పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య. పలుసం సతీష్. సంజీవరెడ్డి సహదేవ్. పాలకూర వెంకటేశము. సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవ చేయుటకు రాజకీయ పదవులు ఉండనవసరం లేదని నిరూపిస్తున్న సమ్మిగౌడ్





## ఎమ్మార్వో తాళ్లూరి దామోదర్

ప్రజా గొంతుక/ కేసముద్రం/ మార్చి/15

సమాజమే దేవాలయము ప్రజలే నా దేవుళ్ళు అనే లక్ష్యంతో ముందుకు సాగుతూ సేవాగుణం కలిగి పేదలకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా నిరుపేద విద్యార్థులకు కూడా తన వంతు సహాయాన్ని అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులు

మంచి మేధా సంపత్తితో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సేవా కార్యక్రమాలు చేస్తున్నారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.మండల కేంద్రంలోని కల్వల పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించిన సమావేశ కార్యక్రమం లో సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ యొక్క లక్ష్యాన్ని ఎంచుకొని ఆ ఆ లక్షయాన్నిషేదించి గమ్యాన్ని చేరుకోవాలని గొప్పగా ఆలోచించి జీవితంలో ఉన్నత స్థానంలో నిలువాలని తన తర్వాత వచ్చే విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. అదేవిధంగా నెల్సన్ మండేలా చెప్పినట్టు ప్రపంచాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అని అన్నారు.అంతేగాక చదువు చేదుగా ఉంటుంది కానీ ఇచ్చే ఫలితాలు తీయగా ఉంటాయని అంటూ ఎడ్యుకేషన్ అనేది ఒక పవర్ఫుల్ వెపన్ అని దాని ద్వారా ప్రపంచాన్ని జయించవచ్చు అని సూచిస్తూ విద్యార్థులు కష్టపడి చదివి10/10 గ్రేడు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని కోరారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేసముద్రం మండల తహసిల్దార్ తాళ్లూరి దామోదర్ మాట్లాడుతూ సమ్మి గౌడ్ సేవా గుణం కలిగి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తూ మండల కేంద్రంలోని పాఠశాలలకు కళాశాలలకు 800ల కు పైగా పేద విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయడం గర్వించదగ్గ విషయమని ఫౌండేషన్ ద్వారా సమాజానికి వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.అదేవిధంగా మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షా విధానంపై పలు సూచనలు చేసి అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఒక గొప్ప లక్ష్యంతో ముందుకెళుతుందని, ఇలాంటి వ్యక్తి ప్రజలకు అవసరమని,తను కోట్లకు అధిపతి కాదని, కష్టపడి సంపాదించిన దాంట్లో పేద ప్రజలకు అదేవిధంగా పేద విద్యార్థులకు సహాయం రూపంలో సదుద్దేశంతో కొంత సహాయాన్ని అందజేస్తున్నారని,ఏమి ఆశించకుండా సమాజ సేవ చేయడం ఉన్నతమైన వ్యక్తి లక్షణమని వయసులో చిన్నవాడైన గొప్ప మనసున్న వ్యక్తి అని ఇలాంటి వాడు అందరికీ అవసరమని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ సేవా గుణంతో ముందుకు వెళుతూ ఎలాంటి దరఖాస్తులు లేకుండా పేద కుటుంబాలకు అలాగే మరణించిన వారికి సహాయాన్ని అందిస్తూ సమస్య అంటే చాలు ఆపద్బాంధవుడిలా అక్కడ ప్రత్యక్షమై రాజకీయ నాయకులు చేయలేని సేవలను కూడా అందిస్తున్న వ్యక్తి అని అలాంటివారు ఈరోజు మన పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేయడం చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా మాజీ వైస్ ఎంపీపీ అనంతరాములు మాట్లాడుతూ మా గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కి సంబంధించిన ఇలాంటి వసతులు కల్పిస్తున్న ఫౌండేషన్ దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటూ వారు కూడా అందించిన ఈ సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అదేవిధంగా మాజీ వార్డు సభ్యులు గండి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులంతా ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు మండల కేంద్రంలోని ప్రతి ఊరిలో ప్రతి గడుపాను తట్టే విధంగా అందుతున్నాయని అదేవిధంగా మా గ్రామంలో కూడా ఎవరు చనిపోయిన స్పందించి సహాయాన్ని అందజేస్తున్నారని మా గ్రామం నుండి వారికి ఎల్లవేళలా ఏ విధమైన సహాయాన్ని అందించడానికి మేము ముందుంటామని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉంటూ,నిండు నూరేళ్లు ఆ దేవుడు ఆశీస్సులు వారికి ఉండాలని ఉంటాయని కోరుకుంటున్నామన్నారు. అనంతరం ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య మాట్లాడుతూ

విద్యార్థులకు ప్రోత్సాహకరంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఎల్ల వేళలా అందుబాటులో ఉంటుందని,పేదరికంలో ఉన్న పేదలు కానీ,పేద విద్యార్థులకు కానీ ఫౌండేషన్ ను సంప్రదించినట్లయితే వారి యొక్క బంగారు భవిష్యత్తుకు ఆర్థిక సహాయం చేస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం సమ్మి గౌడ్ 10/10 గ్రేడు సాధించిన విద్యార్థులకు 5,116 రూ లు ప్రోత్సాహక బహుమతిగా అందిస్తానని చెప్పడం గమనార్హం అని, విద్యార్థులకు పరీక్ష

ప్యాడ్,రాత పరీక్షకు సంబంధించిన సామగ్రి కిట్టును,ముఖ్య అతిథుల సమక్షంలో

ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరపున పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్ల రవి, ఫౌండేషన్ సభ్యులు చిలువేరు సాయి గౌడ్, సంపత్ కొండేటి కళాధర్, వీరేందర్,రాజా, మాజీ ఉపసర్పంచ్ పెదగాని రవి,వార్డు సభ్యులు, కొంతం సూర్యనారాయణ, గంటా బాలకృష్ణారెడ్డి, గంట దామోదర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, దినేష్ గౌడ్, రాజు యాదవ్, చంద్రం గౌడ్, వల్లాల యాకన్న, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నరసయ్య, ఎం. యాకాంబ్రం,రోజా రాణి,రత్నమాల,జ్యోతి, సదానందం,బాల షో రెడ్డి,నాగేందర్,గ్రామ పెద్దలు,అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /పెద్దపల్లి





శుక్రవారం రోజున పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పెద్దపల్లి పట్టణ ,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు 23 కళ్యాణ లక్ష్మి,17 షాదీ ముబారక్ (?40 లక్షల 4వేల 640 రూపాయల) చెక్కులను పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ ,రాబోయే రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడంతో పాటు, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా డబ్బుతో సహా తులం బంగారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని, ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావు లేదని అన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని భద్రాద్రి రామయ్య సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. అందులో భాగంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు రానున్నాయని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు ప్రాధాన్యత క్రమంగా ఇల్లు కేటాయించడం జరుగుతుందని, ఇండ్ల కోసం ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్ , తూముల సుభాష్, నెతెట్ల కుమార్, అమరేష్, శ్రీకాంత్, ఎంపీటీసీ ఏడెల్లి శంకర్, సందవేని రాజేందర్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ సెంటర్ ప్రారంభోత్సవం



ప్రజాగొంతుక //ప్రతినిధి//మహేశ్వరం//మార్చి15 చిక్కిరి. శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో చికెన్ సెంటర్ ని ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మహేశ్వరం మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్, సాయి కృష్ణారెడ్డి, శివ గౌడ్, మహేందర్ బాబు, మంచే కార్తీక్, రమేష్ గౌడ్, తదితర ముఖ్య నాయకులు మరియు చికెన్ సెంటర్ శీను పాల్గొనడం జరిగింది.

## గద్వాల కోటలోని తాయమ్మ అవ్వను దర్శించుకున్న జిల్లా మెగా ఫ్యాన్స్



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

గద్వాల కోటలో వెలసిన తాయమ్మ అవ్వకు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎం శివశంకర్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా మెగాఫ్యాన్స్ అధ్యక్షుడు బి. జమ్మన్న, మెగా అభిమానులు తాయమ్మ అవ్వను దర్శించుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెగాఫ్యాన్స్ ప్రధాన కార్యదర్శి రఘు, గంజిపేట పరుశరామ్, అయ్యప్ప డిజిటల్ రాము, సిద్దు, శివ, మహేష్ నాయుడు, కృష్ణ, కిట్టు నాయుడు, గోనెగండ్ల జగదీష్, చిరు, వి.కృష్ణ, వీరేష్, మెకానిక్ వెంకటేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరామ్ 90 వ జయంతి





ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

బహుజన రాజ్యాధికా సాధకులు,సామాజిక శాస్త్రవేత్త ,బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, మాన్యశ్రీ కాన్షీరామ్ సాహెబ్ 90 వ జయంతి కార్యక్రమం దుమ్మగూడెం మండలం,దబ్బనూతల గ్రామంలో బిఎస్పీ మండల అద్యక్షుడు సరియం భీమ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అథిది గా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ కాన్షీరామ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికార రుచి చూపించిన పోరాట యోధుడని,ఎస్సీ,ఎస్టీ,బిసి,మత మైనారిటీ ప్రజలను చైతన్యం చేసి,రాజ్యాధికార కాంక్ష రగిలించి దేశంలోనే అతిపెద్దదైన ఉత్తర ప్రదేష్ రాష్ట్రానికి బెహన్ కుమారి మాయావతి ని ముఖ్యమంత్రిని చేసిన ధీరుడని కొనియాడారు.కాన్షీరామ్ స్పూర్తితో, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణా రాష్ట్రంలో కూడా అధికారాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కోశాధికారి కొప్పుల నారాయణ,సొందే జానకి రావ్,కల్లూరి బాలు,సోందే కృష్ణ,సొందే కరీం,జజ్జరి సుమన్,సొందే రామకృష్ణ తదితర బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 11,19వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తులశ్రీశైలం, కౌన్సిలర్స్ పోలోజుశ్రీధర్ బాబు,ఆలేనాగరాజు,నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, గోశిక బిక్షపతి, గోశిక మురళి,గోశికభాస్కర్,బత్తుల అంజయ్య,జగన్,ప్రభాకర్,సుధాకర్, బావానారుషీ దనుంజయ,నరహరి తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

గుర్రంపోడు మండలంలోని తేనెపల్లి గ్రామంలో వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారిలో ప్రస్తుత ఒరిగింజ పాలు పోసుకునే దశ నుంచి గింజ ఏర్పడే దశలో ఉన్నందున ఖండ తులసి పురుగు ఆశిస్తున్నట్లు గమనించామని తెలిపారు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువులను తప్పనిసరిగా ఈపాస్ ద్వారానే విక్రయించాలని సూచించారు ఎరువు వాస్తవ నిలువలను ఈపాస్ మిషన్ నిల్వలకు తేడా లేకుండా ఉండాలని అన్నారు డీఏవో వెంట మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి ఉన్నారు

## టి జి పి ఏ నూతన మండల కమిటీల ఎన్నిక







ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు జనరల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ మండల కమిటీల ఎన్నిక, ఏనుకురు ,తల్లాడ,కల్లూరు పెనుబల్లి ,సత్తుపల్లి మండలాల టీ జీ పి ఏ నూతన మండల కమిటీలను ఆయా మండల కేంద్రాలలో ఏర్పాటు చేయనున్నట్లు టీ జీ పి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోల్లమందల శ్రీనివాస రావు ప్రధాన కార్యదర్శి పొట్టపింజర చిట్టిబాబు తెలియజేసారు కనుక ఆయా మండల పరిధిలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు జనరల్ గురుకులాల పేరెంట్స్ అందరూ సకాలంలో హాజరు కావాలని తెలియజేయు చున్నమూ ఇట్టి కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి కోట లోకేష్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యుల మరియు జిల్లా కమిటీ సభ్యుల హాజరు కానున్నారు.

## ఘనంగా ఎల్లమ్మ బోనాలు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలతో గ్రామ ప్రజలను ఆకట్టుకునేలా ఎల్లమ్మ బోనాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనురాధ బాల్ రేడ్డి,ఎంపిటిసి పద్మ రఘు గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మల్లయ్య గౌడ్,మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎంకంటి నరేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు మాజీ సర్పంచ్ ఏ. రాములు గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు గౌడ్, యాదయ్య గౌడ్,వెంకట్ రాములు గౌడ్,గ్రామ యువజన సంఘాల సభ్యులు,మహిళలు, గ్రామ పెద్దలు, గౌడ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 13 లక్షల రూపాయలు పలికిన తై బజార్ వేలం



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

మున్సిపల్ తై బజార్(2024-25) సంవత్సరం వేలం పాట 13 లక్షల రూపాయలకు పొన్నం శ్రీనివాస్ కు దక్కిందని కమిషనర్ కట్ల వేణుమాధవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ఆధ్వర్యంలో తై బజార్ వేలంపాటను నిర్వహించారు వేలంపాటకు హాజరైన ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా సర్కారు పాటకు అదనంగా 13 లక్షల రూపాయలకు పొన్నం శ్రీనివాస్ పాడి దక్కించుకున్నారు దీంతో తై బజార్ వేలం పాట పూర్తయినట్లు చైర్ పర్సన్ పేర్కొన్నారు.

# ఘనంగా కాన్షీరామ్ 90వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

బహుజన రాజ్యాధికార సాధకులు, సామాజిక శాస్త్రవేత్త, బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరామ్ సాహెబ్ 90వ జయంతి వేడుకలు బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు, నాయకులు దుమ్ముగూడెం మండలంలో ఘనంగా నిర్వహించారు. దబ్బనూతల గ్రామంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు సరియం భీమ్ ఆధ్వర్యంలో, నరసాపురం, రేగుబల్లి గ్రామాలలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కనుకు సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్, సీనియర్ నాయకులు వీసంపల్లి నరసింహారావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికార రుచి చూపించిన పోరాట యోధుడని,ఎస్సీ,ఎస్టీ,బిసి,మత మైనారిటీ ప్రజలను చైతన్యం చేసి,రాజ్యాధికార కాంక్ష రగిలించి దేశంలోనే అతిపెద్దదైన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి బెహన్ కుమారి మాయావతి గారిని ముఖ్యమంత్రిని చేసిన ధీరుడని కొనియాడారు.కాన్షీరామ్ గారి స్ఫూర్తితో, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి నాయకత్వంలో తెలంగాణా రాష్ట్రంలో కూడా అధికారాన్ని సాధిస్తామని ఆశాభావం



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కోశాధికారి కొప్పుల నారాయణ,సొందే జానకి రావ్,కల్లూరి బాలు,సోందే కృష్ణ, సొందే కరీం,జజ్జరి సుమన్ , సొందే రామకృష్ణ , బి.ఎస్.పి సీనియర్ నాయకులు ఇల్లందుల శేషావతారం , గొల్లమందల పెంటయ్య , యువజన నాయకులు కొప్పుల శేఖర్ మరియు సోషల్ మీడియా పిఆర్పి తదితరులు పాల్గొన్నారు.

## 13 లక్షల రూపాయలు పలికిన తై బజార్ వేలం



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

ముున్సిపల్ తై బజార్(2024-25) సంవత్సరం వేలం పాట 13 లక్షల రూపాయలకు పొన్నం శ్రీనివాస్ కు దక్కిందని కమిషనర్ కట్ల వేణుమాధవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ఆధ్వర్యంలో తై బజార్ వేలంపాటను నిర్వహించారు వేలంపాటకు హాజరైన ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా సర్కారు పాటకు అదనంగా 13 లక్షల రూపాయలకు పొన్నం శ్రీనివాస్ పాడి దక్కించుకున్నారు దీంతో తై బజార్ వేలం పాట పూర్తయినట్లు చైర్ పర్సన్ పేర్కొన్నారు.

## గీత కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేయాలి.



సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్ల చంద్రశేఖర్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

మెట్పల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ వినోద్ రాథోడ్ కి గీత కార్మికుల కొత్తవి, పాతవి పేర్లు తప్పులుంటే తొందరలో మార్పిడి చేసి గీత కార్మికులకు అందజేయాలని సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్ల చంద్రశేఖర్ గౌడ్ వినతి పత్రం అందజేశారు ఈసందర్భంగాజిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పాత తాలూకా పరిధిలో ఉన్న గీత కార్మికుల సంఘ సభ్యులకు గుర్తింపు కార్డులు లేని వారికి కొత్త కార్డులు అందజేయాలని, పాత కార్డులలో తప్పులుంటే దాన్ని సవరణ చేసి గీత కార్మికుల సంఘాల అధ్యక్షులకు, సభ్యులకు అందజేయాలని ఆయన అన్నారు, ఆయన వెంట ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు నేరెళ్ల సుభాష్ గౌడ్ ఉన్నారు

## సీ సీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మార్వో మహేందర్,తోటకూరి శ్రీనివాస్

పెద్దవంగర మార్చ్

15(ప్రజా గొంతుక )



పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలో నూతన సీ సీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మార్వో అవుతాపురం గ్రామం ఇన్చార్జి విరగంటి మహేందర్ మరియు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తొటకురి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర బోయిన రవి,మండల ఎస్సీ. సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి,గ్రామ ఎస్సీ. సెల్ అధ్యక్షుడు గద్దల సుధాకర్,మహిళా అధ్యక్షురాలు బొమ్మెరబోయిన రేణుక మరియు మైనార్టీ సెల్ అధ్యక్షురాలు సమిన, పాలబిందల సంపత్,గోపాల్,హరీష్,వెంకటేష్,రోహిత్,మధు,మరీయు సోషల్ మీడియా కోఆర్డినేటర్ కసోజూ సోమచరీ తదితరులు పాల్గొన్నారు.

## సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త,కటుకం గణేశ్ కు విశిష్ట రక్తదాన సంధానకర్త అవార్డు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గత17 ఏళ్లుగా రక్తదాన సంధాన కర్తగా 4250 మందికి అవసరం ఉన్న పేషెంట్లకు రక్తదాతల ద్వారా రక్తాన్ని ఇప్పించి, పైగా రక్తదాన సంధాన కర్తగా, సామాజిక సేవలు చేస్తున్న కటుకం గణేష్ కు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ ,తెలంగాణ పెన్షనర్స్ జిల్లా సంఘాలు "విశిష్ట రక్తదాన సంధాన కర్త" గా నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మారక అవార్డును అందజేశారు.శుక్రవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ కార్యాలయంలో ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,కోరుట్ల డివిజన్ ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవీందర్ చేతుల మీదుగా కోరుట్ల నివాసి కటుకం గణేష్ కు "విశిష్ట రక్తదాన సంధానకర్త"గా నేతాజీ స్మారక అవార్డు అందించి ,పట్టుశాలువాలు ,కిరీటధారణ చేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవీందర్ లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 4250 మంది పేషంట్లకు రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించే, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయించడాన్ని వారు కొనియాడారు.

రక్త దానం పై యువతీయువకుల్లో ఉన్న అపోహలను, అవగాహనతో తొలగించి, రక్త దానం కొరకు కృషి చేసిన విశిష్ట వ్యక్తి అని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫిసర్ రవీందర్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా నాయకులు బొల్లం విజయ్,పి.సి.హన్మంత్ రెడ్డి,వి.ప్రకాష్ రావు,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,కోశాధికారి లక్ష్మి నారాయణ,

ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్,సాబిత్ అలీ,రాములు,రాజయ్య,భూమయ్య, కల్లూరు సర్పంచ్ వనతడుపుల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు మేం ప్రోత్సహిస్తాం సాయి కృష్ణారెడ్డి



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం/ /మార్చ్15 చిక్కిరి. శ్రీకాంత్

మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో సాయి కృష్ణారెడ్డి మహేందర్ బాబు నందిపల్లి గ్రామ వాస్తవ్యులు మహేందర్ క్రికెటర్లను ప్రోత్సహిస్తూ వాళ్లకి డ్రెస్ కోడ్ ఇప్పించడం జరిగింది అలాగే మిగతా డోనర్స్ కూడా చాలావరకు ముందుకు రావడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# కోరుట్ల నియోజకవర్గంకు ఎస్ డి ఎఫ్ ద్వారా రెండు కోట్ల14 లక్షల 48 వేల రూపాయలు మంజూరు

## -సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గ%శీ% లోని రెండు మునిసిపాలిటీలు కోరుట్ల మెట్టుపల్లి పట్టణాలకు రాష్ట్ర ప్రభుత్వ ము ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్ డి ఎఫ్ )పథకం ద్వారా మంచినీటి వసతి కల్పనకోసం కోరుట్ల పట్టణంలోని టిటిడి కళ్యాణమండపం పునరుద్ధరణ షాదీ ఖాన అభివృద్ధి పనుల కోసం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగ రావు రెండు కోట్ల 14 లక్షల 48 వేల రూపాయలు మంజూరు చేయించి నట్లు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.శుక్రవారం రోజున స్థానిక పత్రిక విలేకర్ల తో మాట్లాడుచు నియోజకవర్గంలో ఉన్న నీటి సమస్యను కోరుట్ల నియోజకవర్గం లో ఉన్న తాగునీటి సమస్యను జువ్వాడి నరసింగరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లారని అలాగే దివంగత నాయకుడు మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో కోరుట్ల పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానాలనుండి బీద ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కళ్యాణ మండపంనిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించారని అదే సమయంలోరాష్ట్ర శాసనసభకు ఎన్నికలు రావడం వల్ల పనులు కొంత అసంపూర్తిగా మిగిలిపోయాయనిఅన్నారు ఆ తర్వాత గత 15 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న అప్పటి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఏమాత్రం పట్టించుకోలేదని దీనినికూడా ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జిమంత్రి ల దృష్టికి తీసుకువెళ్లినిదులు మంజూరు చేయాల్సిందిగా జువ్వాడి నరసింగరావు కోరారని దీనిపై తక్షణం స్పందించి నియోజకవర్గానికి రెండు కోట్ల 14 లక్షల 48 వేల రూపాయలు రూపాయలు మంజూరు చేశారని అందులో నుండి మెట్టుపల్లి మున్సిపాలిటీకి మంచినిటి వసతి కల్పన కోసం 50 లక్షల 8 వేల రూపాయలు కోరుట్ల పట్టణానికి మంచినీటి వసతి కల్పన కోసం 55 లక్షల 90 వేల రూపాయలు కోరుట్ల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ అనుబంధంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం 38 లక్షల రూపాయలు టిటిడి కళ్యాణమండపం మిగులు పనుల పూర్తి కోసం 32 లక్షల రూపాయలు కోరుట్ల పట్టణంలోని శాది ఖానా మిగులు పనుల పూర్తి కోసం 38 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని జువ్వాడి కృష్ణారావు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు కృష్ణారావు పేర్కొన్నారు



# రెన్యువల్ లేకుండా నడుపుతున్న తూరుబాక ఇసుక ర్యాంపుని రద్దు చేయాలి




## సిపిఐఎంఎల్ ప్రజాపందా పార్టీ దుమ్మగూడెం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పార్టీ మండల కార్యదర్శి దాసరి సాయన్న మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో తూరుబాక ఇసుక ర్యాంపులో ప్రజా సంపద అయిన ఇసుక లూటీకి గురవుతుందని ఆరోపించారు. ఈ ఇసుక ర్యాంపు పరిమిషన్ అయిపోయి చాలా రోజులు అవుతున్నప్పటికీ, ఇప్పుడు కూడా ఇసుక తోలకాలు జరుగుతున్నాయని అన్నారు. కాల పరిమితి అయిపోయిన ర్యాంపు ఏ విధంగా కొనసాగుతుందని ప్రశ్నించారు. అనుమతికి మించిన ఇసుకను డంపు చేశారని, జీరో బండ్ల ద్వారా అక్రమంగా ఆ ఇసుకను తరలిస్తున్నారని అన్నారు. డంపు పాయింటు అనుమతి ఒకచోట ఉంటే అదనంగా రెండు చోట్ల డంపింగ్ల పాయింట్లు చేస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్న మండల రెవెన్యూ అధికారులు, టిఎస్ఎండిసి మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం అన్నారు. మండలంలో చిన్నచితిక ఒకటి రెండు ట్రక్కుల ఇసుక అక్రమంగా తోలకాలు జరిపితే స్పందిస్తున్నటువంటి మండల రెవెన్యూ అధికారులు, లారీలకు లారీల ఇసుక అక్రమంగా తరలి వెళ్తుంటే ఎందుకు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ ర్యాంపుకు సంబంధించినటువంటి అన్ని అనుమతులు, వాటికి సంబంధించినటువంటి వివరాలు బహిర్గత పరచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తక్షణం కలెక్టర్ గారు స్పందించి జరుగుతున్న ఈ ప్రజా సంపదలు లూటీని ఆపాలని, కాల పరిమితి అయిపోయిన తూరుబాక ఇసుక ర్యాంపు ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కచ్చితంగా పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు పార్టీ నాయకులు కొండా చరణ్,మునిగల శివ, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస్ వెంచర్ లో గందరగోళం...పార్కు కూల్చివేత....





## -300కు పైగా కుటుంబాలు ఆందోళన...
## -లక్షలు పోసి ఇల్లు కొనుక్కుంటే గ్యారెంటీ ఎక్కడ..?

ప్రజా గొంతుక న్యూస్/దుండిగల్/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోనీ మల్లంపేట గ్రామంలో లక్ష్మీ శ్రీనివాస వెంచర్ లో గల పార్క్ ను కొందరు వ్యక్తులు ఈ స్థలం మాదే అని వచ్చి జెసిబి తో పార్కులో ఉన్న ఆటవస్తువుని కూల్చివేశారు..

15 ఎకరాలలో 300కు పైగా డూప్లెక్స్ విల్లాలు ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీ అధినేత గుర్రం విజయలక్ష్మి మల్లంపేటలో లక్ష్మీ శ్రీనివాస పేరుతో విల్లాలు నిర్మించి ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఇల్లు కొన్న కుటుంబాలకు రావాల్సిన ఇమ్యూనిటీస్ ప్రముఖ సంస్థ అయిన లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ వాళ్లు ఇవ్వకపోవడంతో గతంలో న్యాయపోరాటానికి దిగారు. దీనిలో భాగంగా స్థానిక నేతలకు వీళ్ళ బాధని చెప్పడంతో వారు పట్టించుకోని దానిలో కొంత భాగమైన ప్రభుత్వ స్థలాన్ని పార్కు కోసం వినియోగించుకోమన్నారు. పార్కు లో కావాల్సిన ఆట వస్తువులు అమర్చుకున్నారు.ఇది ఇలా ఉండగానే ఈ స్థలం మాది అని కొంతమంది వెంచర్లో చొరబడి జెసిబి లతో పార్కులో ఉన్న వస్తువులను ధ్వంసం చేశారు. అడ్డుకోపోయిన మహిళలపై అనుచిత వ్యాఖ్యలుతో పాటు దాడి చేసే ప్రయత్నం చేశారని భయభ్రాంతులకు గురి అయిన స్థానిక మహిళలు మా కుటుంబాలకు ప్రాణహాని ఉంది అని దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.రాత్రి 10:30 సమయం వరకు పోలీస్ స్టేషన్లోనే మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి న్యాయపోరాటానికి దిగారు. పోలీస్ స్టేషన్ లో హౌస్ ఆఫీసర్(సర్కిల్ ఇన్స్పెక్టర్)లేకపోవడంతో ఉదయాన్నే వచ్చి మాట్లాడండి అని మీకు తగిన న్యాయం చేస్తానని సబ్ ఇన్స్పెక్టర్ హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది..

# టిజేయూ జిల్లా కన్వీనర్ గా జై తెలంగాణ న్యూస్ పాషా



ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం జిల్లా

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టిజేయూ) ఖమ్మం జిల్లా కన్వీనర్ గా జై తెలంగాణ న్యూస్ చీఫ్ ఎడిటర్ పాషా(యాకుబ్ పాషా)ను రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు నియమించారు.గతంలో పాషా ఎంతో మంది జర్నలిస్టులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ఛానల్ రిజిస్ట్రేషన్ లు మరియు పత్రిక రిజిస్ట్రేషన్ పై అవగాహన కల్పిస్తూ నూతన జర్నలిస్టులను ప్రోత్సహిస్తూ వారికి ఉపాధి అవకాశాలు చూపించారు.ఈ సంధర్భంగా పాషా మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కు మరియు రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్ ల సమస్యల కోరకు పోరాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ విస్తరణకు నా వంతుగా అంకితా భావంతో కృషి చేస్తానని తెలిపారు.ఈ సంధర్భంగా పలు ఛానల్ లు సీఇవోలు పత్రికల ఎడిటర్ లు మరియు జర్నలిస్ట్ లు పాషా కు శుభాకాంక్షలు తెలిపారు.తన నియామకంలో కీలకపాత్ర పోషించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఐ.ఎఫ్.డ్బ్యూ.జే జాతీయ ఉపాధ్యక్షులు పెద్దాపురం నరసింహ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజమౌళి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి దశరథ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాపురావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.పి క్యాంపు హై స్కూల్ నందు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు బహుకరణ

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

హుజూర్ నగర్ లోని ఎన్.ఎస్.పి హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్,పెన్నులు, పెన్సిల్స్ ఇతర వస్తువులను శుక్రవారంఅందించడం జరిగింది . ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని,10 సంవత్సరాలు ఎన్నో కష్టాలను భరించి మనలను చదివించిన మన తల్లిదండ్రులకు మనమిచ్చే గొప్ప కానుక మన విజయమేనని అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడు ఆ తల్లిదండ్రుల ముఖంలో కనిపించే ఆనందానికి అవధులు ఉండవని, పాఠాలు బోధించిన టీచర్లకు, అష్ట కష్టాలు పడి చదివించిన తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చేలా మీరందరు కృషి చేయాలనీ, అంతేకాకుండా ప్రతి ఒక్కరు ఎదుగుదలకు, ఉన్నత స్థానాలకు ఎదగడానికి, మంచి ఉద్యోగాలు చేయడానికి, ఏ రంగంలోనైనా రాణించడానికి చదివే ప్రాధాన్యమని, ప్రతి ఒక్క విద్యార్థి అది దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని గొప్ప మార్కులు సాధించుకోవాలని విద్యార్థులకు భవిష్యత్ లో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.పదవ తరగతి ఉత్తీర్ణతతోనే విద్యార్థినీ, విద్యార్థులకు మంచి భవిష్యత్తుని సూచిస్తుందని, విద్యార్థులకు ఈ ఎగ్జామ్స్ ఫలితాలే తొలిమెట్టని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మట్టపల్లి రవీందర్ అన్నారు. పదవతరగతి బ్యాచ్ లో 9.8 జి.పి.ఏ పాయింట్స్ సాధించిన ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి 2వేల రూపాయలను అందిస్తానని తేలుకుంట్ల శ్రీనివాస్ వాసవి ట్రేడర్స్ అన్నారు.ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ చైర్మన్: పినపారాళ్ల వంశీ, సభ్యులు పారా.సాయి, శివశంకర్, కాశీ విశ్వనాధ్, భవిత స్కూల్ ప్రిన్సిపాల్ చీకురి రాజేష్, గంజి శివ, రాంబాబు, దగ్గుపాటి రమేష్, ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు రాధదుర్గ, వేముల శ్రీనివాస్, సైదులు(సి.ఆర్.పి), బేబీరాణి, అన్నపూర్ణ, వెంకటేశ్వరరావు, పతంజలి శాస్రి, సైదా, షమి, సరిత మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నాగ దేవత విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం



నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో

శనివారం రోజు ధ్వజస్తంభ గరుడల్వార్ ప్రతిష్ఠతో పాటు షోడశ నాగులను (16 నాగదేవత విగ్రహాలను) ప్రతిష్టించే కార్యక్రమం ఉంటుంది అని నది అగ్రహారం దేవాలయ కమిటీ వారు తెలియజేశారు. ఏ విధమైన నాగదోషాలు ఉన్న తొలగిపోయే విధంగా ఈ 16 నాగులను ప్రతిష్టించి శక్తిని దిగునీకృతం చేసి పూజించిన భక్తాదులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సంప్రాప్తించుటకు ఈ కార్యక్రమం తలపెట్టడమైనదని వారు పేర్కొన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని అనుగ్రహమునకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# కంపు కొడుతున్న పరిసరాలు దోమల బెడదతో రోగాల బారిన కాలనీ వాసులు

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిసరాల పరిశుభ్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాలుగా చర్యలు చేపడుతుంటే క్షేత్ర స్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా పరిస్థితులు దర్శనం ఇస్తున్నాయి. పరిగి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు అనంత రెడ్డి కాలనీలో పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో కాలనీ వాసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.దానికి తోడు దోమలు ఎక్కువగా ఉండడంతో రోగాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీలో ఉన్నటువంటి మురికి కాలువలు సరిగా లేకపోవడంతో మురుగు నీరు ఇళ్ళ మధ్య పారుతుండడంతో పరిసరాలన్నీ కంపు కొడుతున్నాయి అని,ఇట్టి విషయం పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



# పల్లా నీ స్థాయి అది కాదు......

- రాజకీయాల్లో మాట్లాడే భాష కూడా తెలియకుంటే ఎట్లా....
- ప్రజా నాయకుడు కొమ్మూరి ని విమర్శిస్తే సహించేది లేదు
- జనగామ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడుతున్న జననేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి
- విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్




**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

బారాస నాయకులు చిల్లర వ్యాఖ్యలు మానుకోవాలని,ప్రజా నాయకుడు కొమ్మూరి ని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్ అన్నారు.జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు మరియు పట్టణ నాయకులు కలిసి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడు,నాలుగు రోజులుగా సామాజిక మాధ్యమాలలో జనగామ పట్టణానికి తీసుకువచ్చినటువంటి అభివృద్ధి నిధులకు సంబంధించి పల్లా రాజేశ్వర్ రెడ్డి తెచ్చారని సామాజికమాధ్యమాలలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.అలాగే సభ్య సమాజం తలదించుకునే విధంగా రాజకీయ సంస్కృతికి భంగం కలిగే విధంగా ప్రజాస్వామ్య విలువలు దిగజార్చే విధంగా చేస్తున్నటువంటి మాటలు ప్రతాపరెడ్డి పై అవాక్కులు చవాక్కులు చేస్తున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు వారి అనుచర వర్గానికి హెచ్చరిక జారీ చేయడం జరిగింది.2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో భారాస తప్పుడు జీవో సృష్టించి పట్టణ ప్రజల ఓట్లను దండుకునే కుట్రను బహిర్గతం చేయడం జరిగింది.జీవో నెంబర్ 824 తీసుకువచ్చి టీఎస్ ఎఫ్ఐడిసి ద్వారా పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని మోసపు మాటలు మాట్లాడి ప్రజల అభివృద్ధిని మరిచిన నాయకులు ఏదైతే ప్రభుత్వం అవకాశం కోసం రాజకీయ స్వార్థం కోసం తెచ్చిన 824 జీవోను విస్మరించి ప్రజల అవసరాలు తీర్చడంలో ఏ రోజు కూడా ప్రజల కోసం,ప్రజల అవసరాల కోసం పని చేయనటువంటి పరిస్థితుల్లో ఈ ప్రాంత బిడ్డగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోరుకునే గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి పట్టణ సమస్యలను ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీసుకెళ్లి వారి అనుమతితో 25 కోట్ల రూపాయలను మంజూరు చేయించారన్నారు.ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరావు రెడ్డి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.సంబంధిత పూర్తి ఆధారాలు పత్రిక పెద్దలకు ఎలక్ట్రానిక్ మీడియా పెద్దలకు చూపిస్తూ వారి యొక్క పరికరం ప్రజల పట్ల వారికి ఉన్నట్టువంటి అంకితభావం చెప్పడం జరిగింది.మాటలు కాదని ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డిని హెచ్చరించారు.జనగామ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే అత్యంత మిట్ట ప్రాంతమని చేర్యాల ప్రాంత ప్రజల సాగు తాగునీరు కోసం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దగ్గరికి వెళ్లి చేర్యాల ప్రజలు పడుతున్నటువంటి,రైతాంగం పడుతున్నటువంటి కష్టాలను దృష్టికి తీసుకెళ్లి ఎన్నో నిధులు తెచ్చిన ఘనత కొమ్మూరిదని,ఈ ప్రాంత ప్రజల కరువు తీరాలంటే గోదావరి జలాలు మాత్రమే పరిష్కారమని ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి ని అనుమతులు ఇచ్చేంతవరకు వెంటపడి తపాస్ పల్లి రిజర్వాయర్,బొమ్మకూర్ రిజర్వాయర్,వెల్దండ రిజర్వాయర్లు తీసుకొచ్చి మన ప్రాంత ప్రజల కష్టాలు తీర్చింది కొమ్మూరు ప్రతాపరెడ్డి అని గుర్తు చేశారు.సిద్దిపేట ప్రాంతంలో నీటి ఎద్దడితో తాగునీరు లేక సాగునీరు లేక విపరీతమైనటువంటి ఇబ్బందుల్లో ఉన్న సిద్దిపేట ప్రజల దాహార్తి తీర్చడానికి జిల్లాల విభజన పేరుతో చేర్యాల మరియు మద్దూరు,దూల్మిట్ట,కొమురవెల్లి ప్రాంతాలను సిద్దిపేటలో కలుపుకొని తపస్సుపల్లి రిజర్వాయర్ నీటిని దోపిడీ చేస్తున్న మాట నిజం కాదా...అని ప్రశ్నించారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ప్రజల పట్ల,చేర్యాల రైతాంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే శాసనసభలో మా ప్రాంత తపాస్ పల్లి నుండి అక్రమంగా తరలిస్తున్నటువంటి గోదావరి జలాలను వెంటనే ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరాలని,కోరి మీ నీతి నిజాయితీని నిరూపించుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.రాజకీయాలలో,సామాజిక మాధ్యమాలలో గొప్పలు చెప్పుకుంటే ప్రజాసేవ చేసినట్టు కాదని అభివృద్ధి నిధులు తీసుకొచ్చి ప్రజలకి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధికి సహకరించాలని సందర్భంగా హెచ్చరించారు.ఇంకా అధికారం లో ఉన్నాం అనే భ్రమలో పల్లా ఉన్నాడని,ఆ అపోహ నుండి బయటకు రావాలని,భవిష్యత్ ఆగమ్య గోచరం అని తెలిసి మతి భ్రమించి మాట్లాడటం సరి కాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగ్ రావు,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర,6 వ వార్డు కౌన్సిలర్ వంగాల కళ్యాణి, ప్యాక్స్ డైరెక్టర్ మల్లారెడ్డి,జనగామ మండల ఇంచార్జి లింగాల నర్సిరెడ్డి,జనగామ మండల ప్యాక్స్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,17 వవార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణు,16 వార్డు కౌన్సిలర్ గాదేపాక రామచంద్రం,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి,సీనియర్ నాయకులు ఆలేటి సిద్దిరాములు,ఎంపీటీసీ మెరుగు బాలరాజు,మాజీ ఎంపీటీసీ గణిపాక మహేందర్,మైనార్టీ పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మున్నీ బేగం,అండాలు,మోర్తాల ప్రభాకర్,గాజే అనిల్,గొలుసుల దుర్గేశ్,మచ్చ ప్రవీణ్,వేముల మల్లేష్,జాయ మల్లేష్,బృంగి భాస్కర్,బొరెల్లి సిద్దులు,జనార్దన్, గంధమల్ల కమలాకర్,గుగ్గిళ్ల శ్రీధర్,మారబోయిన ప్రకాష్, రఘు,ప్రవర్ధన్, అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని ఉపాధ్యాయినిలతో మండల స్థాయి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు



**ప్రజా గొంతుక న్యూస్మహమ్మదాబాద్ మార్చి 15**

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం

ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఎం.ఈ.ఓ వెంకటయ్య పి ఆర్ టి యు మండల అధ్యక్షులు విజయానంద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయినిల మధ్య ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. స్త్రీ ఒక శక్తి స్వరూపం, ప్రేమకు, త్యాగానికి, సహనానికి ప్రతిరూపం మహిళ అని అలాంటి మహిళా ఉపాధ్యాయులను గౌరవించుకోవడం మాకు దక్కిన అదృష్టం అని పి.ఆర్.టి.యు.టీఎస్ రాష్ట్ర బాధ్యులు వేణుగోపాల్ గారు అన్నారు.జిల్లా బాధ్యులు గీతగారు మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన ఆటలు మాకు పాఠశాల రోజులను గుర్తు చేశాయి, ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకారాన్ని అందించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ మండల అధ్యక్షులు విజయానంద్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, పి ఆర్ టి యు జిల్లా బాధ్యులు రామకృష్ణారెడ్డి రత్నమాల, మండల బాధ్యులు లు నర్సింహులు, బాలరాజు మరియు శోభారాణి, నాగమ ణి మంజుల పుష్పలత కవిత తదితరులు పాల్గొన్నారు.



## ధరణి రికార్డుల పరిశీలన



-ప్రజా పాలన సేవా కేంద్రాల తనిఖీ
-తప్పులు దొర్లకుండా లబ్ధిదారుల ఈ-కేవైసీ నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లాలోని రఘునాథపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డు రూం,రిజిస్ట్రేషన్ రూంలను పరిశీలించారు.అలాగే రికార్డుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ధరణిలో నమోదైన భూమి పెండింగ్ దరఖాస్తులపై పరిశీలన చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి,మహాలక్ష్మి దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలించారు.అలాగే దరఖాస్తుల నమోదు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎటువంటి తప్పులు దొర్లకుండా పకడ్బందీగా ఈ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని,పలు సూచనలు చేశారు.ప్రతి రోజు ఈ నమోదు ప్రక్రియపై రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ యుగంధర్, ఎంపిడిఓ శ్రీనివాస్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ నూతన కార్యవర్గం నియామకం



**యాదగిరిగుట్ట, మార్చి 15 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:**

భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని గోశాల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయగా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని పార్టీ పట్టణాధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. బిజెపి పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా బందారపు మల్లేష్ గౌడ్, చిత్తర్ల కృష్ణ గౌడ్, బోడ రాధ లు, కార్యదర్శులుగా నల్ల వాసుదేవ రెడ్డి, దొమ్మాట ప్రభాకర్, జంపాల శ్రీను లు, సోషల్ మీడియా కన్వీనర్ గా కొన్నె ప్రశాంత్ లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలో పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో యాదగిరిగుట్ట పట్టణంలో బిజెపి అత్యధిక ఓట్లు సాధించేలా కృషి చేయాలని కోరారు.

## బిజెపి పట్టణ నూతన కార్యవర్గం నియామకం



యాదగిరిగుట్ట, మార్చి 15 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:

భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని గోశాల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయగా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని పార్టీ పట్టణాధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. బిజెపి పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా బందారపు మల్లేష్ గౌడ్, చిత్తర్ల కృష్ణ గౌడ్, బోడ రాధ లు, కార్యదర్శులుగా నల్ల వాసుదేవ రెడ్డి, దొమ్మాట ప్రభాకర్, జంపాల శ్రీను లు, సోషల్ మీడియా కన్వీనర్ గా కొన్నె ప్రశాంత్ లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలో పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో యాదగిరిగుట్ట పట్టణంలో బిజెపి అత్యధిక ఓట్లు సాధించేలా కృషి చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన



-ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

**పెద్దవంగర మార్చ్ 15(ప్రజా గొంతుక )**

చెన్నూరు (ప్రస్తుత పాలకుర్తి )నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు కుటుంబాన్ని ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ పరామర్శించారు.సుధాకర్ రావు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు.కాగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడేకొత్తపల్లి గ్రామంలో సుధాకర్ రావు కుటుంబీకులను పరామర్శించారు.ఆమె వెంట మాజీ ఎంపిపి జ్యోతి వెంకన్న,నాయక్,బిఆర్ఎస్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్,మల్లికార్జునచారి, సుభాష్,ఎం.శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు,యాకన్న రామ్మూర్తి,బీరన్న,రాజు, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన రెండవ రోజు ఉత్సవాలు



**ప్రజా గొంతుక గద్వాల టౌన్........**

. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణ సమీపంలోని నది అగ్రహారం వద్ద గల శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం నాటికి ధ్వజస్తంభ ప్రతిష్టాపనఉత్సవాలు రెండో రోజుకు చేరాయి. మొదటి రోజైన గురువారం నాడు ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. స్వస్తిశ్రీ శోభాకృత నామ సంవత్సరం ఫాల్గుణ ఈనెల 14న గురువారం నాడు ఉదయం పుణ్యా వచనం, మాతృక పూజనం యాగశాల ప్రవేశం, గౌరసర్ప వీకనం, దేవత ఆహ్వానం, అగ్ని ప్రతిష్టాపన. సాయంత్రం 4 గంటలకు సాయం పూజ శాంతి హోమం, జలాధివాసము, స్వస్తి, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఈనెల 15న శుక్రవారం ఉదయం ఆవాహిత దేవత హోమం, ధాన్యాదివాసం. సాయంత్రం 4 గంటలకు మహాస్నపనం, శయ్యాదివాసం, స్వస్తి, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 16న శనివారం ఉదయం 5 గంటలకు శాంతి హోమం గర్త పూజ, ఉదయం 6-15 గంటలకు అమృత సిద్ధి యోగం లో యంత్ర, ధ్వజ, గరుడ, నాగ ,బలిపీఠ, ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ,బలిహరణం ,నేత్ర నీలనం, 11-30 గంటలకు మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ పూజాది కార్యక్రమాలు ఆలయ పూజారి ప్రసన్న చారి ఆధ్వర్యంలో ఇతర పూజారులతో కలిసి నిర్వహించడం జరుగు తుంది. ఈ మహోత్సవములకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, శనివారం మధ్యాహ్నం 1 గంటలకు తీర్థ ప్రసాదములు, అన్న ప్రసాదము స్వీకరించి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందగలరని భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు , ఎం. శ్రీకాంత్ , పూజారి కేశవ్ ,సతీష్ కుమార్ ,పత్తి శ్రీహరి తదితరులు కోరారు. కాగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ మొదటి రోజు గురువారం, రెండవ రోజు అయిన శుక్రవారం నాడు జరిగిన పూజాది కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి వచ్చి స్వామివారి ఉత్సవ కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గద్వాల పట్టణ ప్రజలతోపాటు పరిసర గ్రామాల్లోని ప్రజలు ఈ పూజాది కార్యక్రమాలకు హాజరయ్యారు. మొదటిరోజు, రెండవ రోజు ఉత్సవ కార్యక్రమాలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు.



# జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి.



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ (మార్చి15):

జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లాలో గాలికుంటు నివారణ కొరకు పశు వైద్య సిబ్బంది టీకాలు వేస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక అధికారి మనోహర్ తెలిపారు.మార్చి15 వ తేదీ నుండి ఏప్రిల్14 వ తేదీ వరకు నెల రోజులు జిల్లాలోని తెల్ల పశువులు,నల్ల పశువులు అనగా ఆవులు గేదల్లో గాలికుంటు నివారణ కొరకు పశు వైద్య సిబ్బంది టీకాలు వేస్తున్నందున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని పశుసంపదను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్



పెద్దవంగర మార్చ్ 15(ప్రజా గొంతుక )

పెద్దవంగర మండలం పోచారం గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్.

ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి కి నోచుకోలేదని, నీర్లక్షపు పాలన చేసి ప్రజలను మోసం చేసారని ఆరోపించారు, మండలం లో అన్ని గ్రామాలను ఆదార్శ గ్రామలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు,ఎవరెన్ని చెప్పిన ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి,మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కాలేరు కర్ణాకర్,పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు,పోచారం గ్రామ శాఖ అధ్యక్షులు మద్దెల యాకన్న మాజీ ఎంపీపీ బానోత్ వెంకన్న, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయినిగూడెంలో గుట్టమీద ముసలయ్య జాతరను సందర్శించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు దనసరి సూర్య



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మార్చి 15: ములుగు మండలంలోని రాయినిగూడెం గ్రామంలో గుట్ట మీది ముసలయ్య అన్వర్ కన్నయ్య జాతరకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు దనసరి సూర్య, ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతరం మాట్లాడుతూ, ముసలయ్య జాతర ఆలయానికి రోడ్డు, మంచినీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం, ఆలయానికి నిధులు సమ కూరుస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ఆలయ కమిటీ అధ్యక్షుడు తవుటి నారాయణ, ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు, విగ్రహదాత మహమ్మద్ అక్బర్ పాషా, పూజార్లు రామస్వామి, బుచ్చి రాములు, పెద్దరాజు, పుష్పనీల, తవుటి సమ్మక్క, ఈసం సమ్మయ్య, చిన్న రాజు, తవుటి వీరస్వామి తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు.



# యాదగిరిగుట్ట పై గత సంప్రదాయాలను అమలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మార్చి 15 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:

యాదగిరిగుట్టపై శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఒక రాత్రి కొండపైన నిద్ర చేసి మొక్కును చెల్లించుకొనే వారు గత ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధి పేరు మీద పాత ఆచారాలను పాటించకుండా,వాటికి స్థలాలు లేకుండాచేశారు.దీంతో ఆలేరు నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదం తో గెలిచిన ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గత సంప్రదాయలను,ఆచారాలను, ఒక్కొక్కటిగా అమలులోకి తీసుకొని వస్తున్నారు. తాజాగా మొక్కులు చెల్లించుకొనేందుకు కొబ్బరికాయలు కొట్టే స్థలన్ని ప్రారంభించారు.దీంతో పాటు అంతకముందు ఆటో కార్మికులను కొండపైకి అనుమతించారు.

శుక్రవారం ఉదయం యాదగిరిగుట్ట పైన భక్తులు నిద్ర చేయడం కోసం డార్మెంటరి హాల్ ని ప్రభుత్వ.విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలయ అధికారులతో కలిసి ప్రారంభించారు.అదేవిధంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ధార్మిక సాహిత్య మహాసభలను ప్రారంభించారు.అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎండ కాలం భక్తుల సౌకర్యార్థం కోసం షెడ్ నిర్మాణం కు శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృష్ణావతార సేవలో పాల్గొని సాష్టాంగ నమస్కారం చేశారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## శ్రీనివాస్ మృతి



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి మండల పరిధిలోని, సయ్యద్ మల్కాపూర్ గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది, పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాలు మద్గుల్ చిట్టెంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ సన్నాఫ్ నర్సింలు వయస్సు 40 సంవత్సరాలు కులం వ్యక్తి వ్యవసాయం శుక్రవారం నాడు ఉదయం 10 గంటలకు అన్నగారి కూతురికి పెళ్లి సంబంధం చూడడానికి గ్రామం నుండి తన మోటార్ సైకిల్ నెంబర్ ఏపీ 28 డియర్ 9267 గల వాహనంపై బాస్ పల్లి వెళుతుండగా రాఘవపూర్ గేట్ సమీపంలోకి వెళ్లగా వారి భార్య భర్తకి ఫోన్ చేసి మేము వస్తున్నాం నువ్వు తిరిగి నువ్వు పరిగి వెళ్ళు అని చెప్పగా తన మోటార్ పై పరిగి వస్తుండగా మార్గమధ్యలో రెండు గంటల పదిహేను నిమిషాలకు సయ్యద్ మల్కాపూర్ గేట్ దగ్గరలో ఉన్న గణేష్ వేబ్రిడ్జ్ సమీపం దగ్గర వెళ్ళగానే పరిగి నుండి రాఘవపూర్ వైపు వస్తున్న ఒక కంటైనర్ లారీ నెంబర్ ఏపీ 21 టి డబ్ల్యూ 8112 గల దాని డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఇండికేటర్ లైట్ వేయకుండా సడన్గా రైట్ సైడ్ కి మల్పడంతో శ్రీనివాస్ కంటైనర్ కి వెనుక భాగంలో గుద్దుకోవడంతో తన ఎడమవైపు ఛాతి భాగంలో బలమైన సత్తగాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందైనాడు కావున లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని వారి కుటుంబ సభ్యులు కోరారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

## పి.వై.ఎల్. ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్




ఆలేరు, మార్చి 15 (ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి):

దేశంలోని ప్రధాన సమస్యలను ప్రజలు ప్రశ్నించకుండా, వారి మధ్య చిచ్చులు పెట్టి మతం పేరుతో రెచ్చగొడుతున్నారని, భగత్ సింగ్ ఇచ్చిన ప్రేరణతో బి.జె.పి.మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా యువతరం,విద్యార్థిలోకం ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు.

శుక్రవారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.కళాశాలలో భగత్ సింగ్ 93వ వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం ఇచ్చారు. ఉరితాడును ముద్దాడి అమరులయ్యారు. భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అమెరికా, రష్యా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. దేశంలో రోజురోజుకీ మతోన్మాదం, ఫాసిజం పెరుగుతుంది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో విఫలం అయ్యాయన్నారు. ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారి పడుతున్నారన్నారు. సమానత్వం, సమసమాజకోసం జరుగుతున్న పోరాటంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15 నుండి 30 వరకు భగత్ సింగ్,రాజు గురు సుఖదేవ్ ల వర్ధంతులను పి.డి.ఎస్.యూ పి.వై.ఎల్. ఆధ్వర్యంలో గ్రామగ్రామాన, వాడవాడనా జరపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇక్కిరి కుమార్, రాచకొండ ఉదయ్, లక్ష్మణ్ , ప్రసాద్ ,రాఘవేంద్ర, యష్వంత్, శ్రవణ్, నరేష్, భువనేశ్వర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు చట్టాలపై అవగాహన పొందాలి...





## -రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

వినియోగదారులు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొందినప్పుడే సమాజంలో జరిగే మోసాలను ఎదుర్కొనే శక్తి వస్తుందని రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొందినప్పుడే మోసాలపై నియంత్రణ సాధించగలుగుతామన్నారు.వినియోగదారుల చైతన్యం కొరకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 24 మార్చి 15వ తేదీలలో సమావేశాలు ఏర్పాటు చేసి వినియోగదారులకు సంక్రమించే హక్కులను తెలియజేస్తున్న ప్రతిఫలాలు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయన్నారు.ఇది కేవలం నిర్లక్ష్య ధోరణి మాత్రమేనని అభిప్రాయపడ్డారు.విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ధైర్యంగా మాట్లాడాలన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వ్యాపార రంగాలలో కూడా విస్తృతంగా దూసుకుపోతున్నదని ఆన్లైన్ మోసాలు పెరిగిపోతున్న తరుణమని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు.ఈ సమావేశంలో ప్రధాన అంశంగా న్యాయమైన బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు కొరకు పక్షపాతం,పారదర్శకత,జవాబుదారితనం,గోప్యత,భద్రత వంటివి వినియోగదారుల ఫోరం ప్రభుత్వాలను వ్యాపారవేత్తలను వాడుకదారులను ఐక్యంగా పనిచేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ని అభివృద్ధి పరచి ఉపయోగించాలనే ఉద్దేశంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.1986లో ప్రవేశపెట్టిన చట్టం మరింత బలోపేతం చేస్తూ నూతన వినియోగదారుల పరిరక్షణ చట్టం 2020,జులై 20వ తేదీ నుండి అమల్లోకి వచ్చిందన్నారు.ఈ నూతన చట్టం 2019లో పలు విధాలుగా వినియోగదారులకు రక్షణ కవచంగా ఉందని,వస్తువు కొనుగోలు ఏ రూపంలో చేసిన ఆన్లైన్లో,ఆఫ్లైన్,మల్టీ లెవెల్ మార్కెటింగ్,ఈ కామర్స్,ఈ ఫైలింగ్ తదితర విధానాల ద్వారా వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేస్తే వినియోగదారుని గానే పరిగణిస్తూ నూతన చట్టం రక్షణగా నిలుస్తున్నదన్నారు.ఈ చట్టం ప్రకారం కొనుగోలు చేసిన వస్తువు విలువ కోటి రూపాయల లోపు ఉంటే జిల్లా కమిషన్ పరిధిలోను,10 కోట్ల వరకు అయితే రాష్ట్ర కమిషన్ పరిధిలోను,10 కోట్లకు పైబడి ఉంటే నేరుగా జాతీయ కమిషన్ లోను ఫిర్యాదు చేసి అతి తక్కువ రుసుము తో పరిష్కారం పొందవచ్చునన్నారు.ఆహారం కల్తీ జరిగినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం వినియోగదారుల హక్కుల పై విద్యార్థులలో చైతన్యం పెంచేందుకు ఏర్పాటుచేసిన పోటీలపై గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారిణి రోజా రాణి,సివిల్ సప్లై జనరల్ మేనేజర్ ప్రసాద్,జడ్పీ సీఈవో అనిల్ కుమార్,డిఆర్డిఓ

మొగులప్ప,వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు నవీన్ శర్మ,ఎం.జె.పి. గురుకులం ప్రిన్సిపాల్ అనిత,బచ్చన్నపేట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులం విద్యార్థినిలు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ ను భువనగిరి ఎంపీ టికెట్ కోరిన శ్రీకాంత్ చారి తల్లి



భువనగిరి, మార్చి 15 (ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి):

భువనగిరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం తనకు ఇవ్వాలని అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ కోరారు. గన్ పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద తన తనయుడు శ్రీకాంతా చారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ఎవరూ టికెట్ ఇవ్వకపోతే ఇండి పెండెంట్ గా పోటీ చేస్తాన న్నారు. పార్టీలు తనపై పోటీకి అభ్యర్థులను నిలబెట్టకూడదని కోరారు. బిఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని కేసీఆర్ ను కోరానని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం అసువులు బాసిన అమర వీరుల కుటుంబాలకు పదేళ్లయినా న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం వెయ్యిమంది అమరులయ్యారని, వారిలో తన కొడుకు కూడా ఒకరని శంకరమ్మ చెప్పారు.వారి కుటుంబాలకు ఎలాంటి పదవులు లభించలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేయనివారు మాత్రం మంత్రులు, ఎమ్మెల్యేలు అయ్యారని విమర్శిం చారు.

## ప్రజా పాలన దరఖాస్తులతో గోస పడుతున్న ప్రజల బాధలను పరిష్కరించండి



-జనగామ జిల్లా జె.ఏ.సి నాయకుల విజ్ఞప్తి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజా పాలనతో ప్రజలకు 6 గ్యారంటిలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెపుతున్న కాంగ్రెస్ నాయకులు ఇబ్బంది పడుతున్న ప్రజల కష్టాలను తీర్చాలని,ప్రజా పాలన" ధరఖాస్తు ఇచ్చిన కూడా ప్రజలకు జీరో కరెంట్,గ్యాస్ సబ్సిడీ అందక పోవడంతో వృద్దులు,మహిళలు తీవ్రంగా ఇబ్బందింపడుతున్నారని జిల్లా జేఏసి నాయకులు ఆరోపించారు.జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వందల సంఖ్యలో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించాలని జెఏసి ఆధ్వర్యంలో ఆందోళన చేయగా, అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదని సమాధానం ఇచ్చారన్నారు.ఈ సంధ్భంగా జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు,ప్రభుత్వం వెంటనే ప్రజాపాలన సమస్యలు పరిష్కరించాలని,ఒక్క టిక్కు పెట్టలేదని కారణంతో జీరో కరెంట్ ,గ్యాస్ సబ్సిడీ ఇవ్వక పోవడం సరైన పద్దతి కాదని, వెంటనే అందరికీ అన్ని పథకాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జెఏసినాయకులు గన్ను కార్తీక్,తుంగ కౌశిక్,మద్దెల కార్తీక్,నర్సింగ్,చింటు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్ జగన్ పై దాడి చేసిన వారిపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

డిప్యూటీ తాసిల్దార్ జగన్ పై దాడిని టీఎన్జీవో తీవ్రంగా ఖండిస్తూ జిల్లా కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్ తో టిఎన్జీవో నాయకులు రాజ నర్సయ్య,రాం నర్సయ్య,మధు, ప్రభాకర్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి దాడి చేసిన వారిపై పోలీసులకు పిర్యాదు చేశారు.వారిని కఠినంగా శిక్షించాలని,వివిధ సెక్షన్స్ కింద ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగినదన్నారు.ఉద్యోగులపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని టీఎన్జీవో జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు రాణా ప్రతాప్,అవినాష్, వెంకటేశ్వర్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా

క్లాస్ వన్ కాంట్రాక్టర్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు తిరుపతయ్య సాగర్

ప్రజా గొంతుక దినపత్రిక

వనపర్తి: డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో డబ్బులు ఇచ్చామంటూ తప్పుడు ఆరోపణలు చేసి జిల్లా పోలీసు అధికారికి ఫిర్యాదు చేసిన వారిపై పరువు నష్టం దావా కేసు వేస్తాఅని వనపర్తి జిల్లా సగర సంగం అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ అన్నారు.

శుక్రవారం నాడు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... పలు జిల్లాల్లో క్లాస్ వన్ గ్రేడ్ కాంట్రాక్టర్ లైసెన్స్ కలిగి ఉన్న తిరుపతయ్య సాగర్ వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టేందుకు టెండర్ రావడం జరిగిందని చెప్పారు. 2022 సంవత్సరంలో రావడం జరిగింది. ఈ టెండర్ ఇండ్లకు సంబంధించినవి అన్నిటిని పురోగతిలో పెడుతూ ఉంటే కొందరు పడి రాక.. నాపై అక్రమ ఆగడాలకు తెరలేపారని ఆయన ఆరోపించారు. ఇండ్లలో అవకతవకలుంటే ప్రశ్నించాలి కానీ నిజాలు తెలుసుకోకుండా నాపై జిల్లా ఎస్పీకి పిర్యాదు చేయడం సరికాదన్నారు.

20 ఇండ్లకు నిర్మాణానికి గాను ఒక కోటి 80 వేల రూపాయలు వ్యయంతో టెండర్ రావడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 75 లక్షలు పెట్టి కట్టడం జరిగిందని కానీ ఇండ్ల పైన ప్రభుత్వపరంగా ఏ లబ్ధి జరగలేదని తెలిపారు. కానీ కొందరు వ్యక్తులు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పత్రికలలో రెండు కోట్ల 80 లక్షల అవినీతి చేశారంటూ వార్తలు ప్రచురించడమే కాకుండా వనపర్తి జిల్లా పోలీస్ అధికారి ఫిర్యాదు చేశారు.



ఇట్టి విషయంపై పోలీసు అధికారులకు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చిందని పలు జిల్లాల్లో క్లాస్ వన్ గ్రేడ్ కాంట్రాక్టర్ లైసెన్స్ కలిగి ఉన్న తనపై తప్పుడు ఆరోపణలు చేసి తన వృత్తికి ఆటంకం కలిగించే మానసిక శోభకు గురిచేసిన వ్యక్తుల పై పరువు నష్టం దావా కేసు వేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకా సత్యం సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర్ , జిల్లా ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సాగర్, గొబ్బురి చంద్రయుడు సాగర్ కీర్తి వాటర్, పెబ్బేరుచీర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో రికార్డు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి







అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా 112 శతక పద్యాలను గానం చేసి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లగురుదేవ్ విద్యాలయానికి చెందిన 120 మంది విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనీయులని అన్నారు. ఈవిద్యార్థులను శుక్రవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చర్ల ఎస్సెలు టివిఆర్ సూరి, నర్సిరెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులు మాతృభాషలో గానం చేసి రికార్డు స్థాపించడం గర్వకారణమని అన్నారు. విద్యార్థలను ఈ దిశగా ప్రోత్సహించిన విద్యాలయం ఉపాధ్యాయు లను, సన్మానించారు. అనంతరంవిద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

# కవిత ను కుట్రపూరితంగా అరెస్ట్ చేయుడాన్ని ఖండిస్తున్నాం.....



- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ ఉద్యమ నాయకురాలు మాజీ ఎంపీ,ప్రస్తుత ఎమ్మెల్సీ తెలంగాణ సాధకులు కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ను కుట్రపూరితంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక వారి కుటుంబ సభ్యులైన మహిళలపై భారత చట్టాలకు విరుద్ధంగా సాయంత్రం 6:00 గంటల తర్వాత సుప్రీం కోర్టులో ఇచ్చిన మాటకు విరుద్ధంగా రెండు రోజులు సెలవులు చూసి అరెస్ట్





జనగామ: ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ అంబేద్కర్ చౌరస్తా లో ధర్నా నిర్వహిస్తున్న బారాస నాయకులు

చేశారని,రాజకీయ కక్ష తీర్చుకొనుటకు ఈవిధంగా కక్షపూరితమైన చర్యలను తెలంగాణ ప్రజానీకం గమనిస్తుందన్నారు.రాజకీయాన్ని రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ అరెస్టులతో కాదన్నారు.అక్రమ కేసులతో ఎదుర్కోవాలి అని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం కలసి చేసిన చర్యగా ప్రజలు భావిస్తున్నారన్నారు.కుట్రపూరితమైన అరెస్టులను తెలంగాణ ప్రజలు ఖండించి ఈ సమయంలో కెసిఆర్ కి, బారాస పార్టీకి అండగా నిలవాలని కోరుతూ,అదే విధంగా అక్రమ అరెస్ట్ కాబడిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నామన్నారు.

# తెలంగాణ వీరులదే

సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముందు సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ "విమోచనదినం"గా జరపాలని నోటిఫికేషన్ జారీచేసింది కేంద్ర ప్రభుత్వం. మహోన్నత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సెప్టెంబర్ 17కు గల ప్రత్యేకత ఎవరూ కాదనలేనిదే. జాతికి గర్వకారణమైన ఆ పోరాటఖ్యాతిని తస్కరించి దానికి వక్రభాష్యాలు చెపుతూ, విశాల ప్రజామోదమున్న ఆ చారిత్రక సందర్భాన్ని తమ రాజకీయ ప్రయోజ నాలకు వాడుకోజూడటమే ఆక్షేపణీయం. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం చేస్తున్నది అదే. ఇప్పటికే సెప్టెంబర్ 17 వచ్చిందంటే వీరి "పరివారం" నిత్యం "విమోచనదినం" పేరుతో అనేకానేక అసత్య ప్రచారలకు పూనుకుంటోంది. ఇప్పుడు ప్రభుత్వమే ఆ అబద్ధాలను అధికారికం చేస్తూ భవిష్యత్ తరాలకు అందించజూస్తోంది. విచిత్రమేమిటంటే వీరెవరూ ఈ పోరాటంలో ఒక్క నెత్తురుబొట్టు చిందించినవారూ కాదు. చుక్క చెమట రాల్చినవారూ కారు! కానీ కులమతాల కతీతంగా తెలంగాణ ప్రజలు లిఖించిన త్యాగాల చరిత్రకు మతం రంగు పులుముతున్నారు. ఇది హిందూ ప్రజలకూ ముస్లిం రాజుకూ మధ్య యుద్ధంగా చిత్రిస్తూ వక్రభాష్యాలు చెపుతున్నారు. "ముస్లింల పాలన కింద ఉన్న హిందూ ప్రజలకు 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వం విమోచన కలిగించింది" అన్న అశాస్త్రీయ వాదనను ముందుకు తెస్తున్నారు. అసలు హైదరాబాద్ సంస్థానం ముస్లిం పాలన కింద ఉండేదన్నదే అర్ధసత్యం. పాలకుడు ముస్లిం కావొచ్చు%ా% అతడి మతం ఇస్లాం కావొచ్చు%ా% కానీ ఆ రాజు ఆధారపడి పాలన సాగించింది హిందూ భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్ల మీదే. ప్రజలు ప్రత్యక్షంగా దోపిడీకి, విపరీతమైన పీడనకు గురయింది వీరి చేతుల్లోనే. అత్యంత క్రూరులూ మతోన్మాదులైన రజాకార్ మూకలన్నిటికీ ఈ హిందూ దొరల గడీలలోనే విడిది. అక్కడే తిని, తాగి ఈ కసాయి మూకలు ప్రజలమీద కిరాతక దాడులు చేసేవి అన్న సంగతి మరువగలమా? రజాకార్ల సైన్యాధ్యక్షుడు ఖాసీం రజ్వీ ముస్లిం అయితే,వాడికి ఆశ్రయమిచ్చిన విసునూర్ దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి హిందువేగా! అతని దాష్టీకానికి బలైన బందగీ ముస్లిం కాదా? లక్షల ఎకరాలకు అధిపతిగా జనాల మూల్గులు పీల్చిన జన్నారెడ్డి ప్రతాపరెడ్డి ఎవరు? పసిబిడ్డల తల్లుల్ని మోదుగుడొప్పల్లో పాలు పిండించి పరీక్షించిన



పసునూరి రామ్మోహన్‌రావు ఎవరు? నీర్మాల నియంత లింగాల నర్సింహారెడ్డి ఎవరు? కోడూరి కర్కోట కుడు గడ్డం నర్సింహారెడ్డి ఎవరు? వీరి అమానుషాలను ఎండగట్టిన షోయబుల్లాఖాన్ ఎవరు? వీరి దురాగతాలను ప్రతిఘటించిన మఖ్దూం మొహియుద్దీన్ ఎవరు? ఈ చరిత్రనిండా ఇటువంటివెన్నో ఉదాహరణలు%ా% వీటిలో "పీడకులు పీడితులు" అన్న విభజనకు తప్ప "హిందువులు ముస్లింలు" అనే విభజనకు ఆస్కారముందా? ఇక 1948 సెప్టెంబర్ 17న జరిగింది విమోచనే అయితే, 1950 జనవరి 26 దాకా హైదరాబాద్ రాజ్య పాలన నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పేరు మీదనే ఎందుకు సాగినట్టు? ఆ తరువాత 1956 దాకా ఆయన రాజప్రముఖ్ (గవర్నర్)గా ఎలా కొనసాగినట్టు? దుర్మార్గమైన ఫ్యూడల్ నిరంకుశ పాలన సాగించి, ప్రజల రక్తమాంసాలు పిండి, పన్నులు వసూలు చేసి, ఆనాటికి ప్రపంచంలోనే అత్యంత ధనికులలో ఒకనిగా చలామణీ అయిన నిజాం ఆస్తులను ఎందుకు స్వాధీనం చేసుకోలేదు? పైగా రాజభరణాల పేరుతో ఇచ్చిన కోట్ల రూకల్ని నాడు ఇందిరా గాంధీ రద్దు చేస్తే దాన్ని పూర్తిగా వ్యతిరేకించింది జనసంఘం, నేటి బీజేపీ మాతృక. ఈ ప్రశ్నలకు సర్కారు వారు జవాబు చెప్పగలరా? అదే నిజమైతే ఆ తరువాత కూడా ప్రజలు సాయుధ పోరాటం ఎందుకు కొనసాగించినట్టూ? ఎందుకంటే ఆ రోజుతో ఏదో మార్పు వచ్చినట్టు ప్రజలు భావించలేదు గనుక. వీరు చెపుతున్నట్టు 1948 సెప్టెంబర్ 17న విమోచన పూర్తయితే 1951 దాకా పటేల్ పటాలాలు తెలంగాణను ఎందుకు వీడలేదు? ఎందుకంటే అవి వచ్చింది నిజాం రాజు కోసం కాదు గనుక. వాటి "ఆపరేషన్ పోలో" అసలు లక్ష్యం కమ్యూనిస్టులే గనుక. తెలంగాణ ప్రజలపై, కమ్యూనిస్టులపై నిజాం పోలీసులు, రజాకారు మూకలకంటే యూనియన్ సైన్యాల హత్యలూ అకత్యాలే ఎక్కువ గనుక దీనిని బట్టి అర్థమవుతున్నదేమిటి? ఏలినవారు చెపుతున్నట్టు ఇది విమోచనే అయితే ఎవరి నుండి ఎవరికి విమోచన? ఈ చారిత్రక వాస్తవా లన్నీ విస్మరించి, వక్రీకరించి "విమోచనగానా లాపన" చేయడంలో వీరికి కొన్ని నిర్దిష్టమైన ప్రయోజనాలున్నాయన్న సంగతి తెలియనిది కాదు.

ఇక్కడ గమనించవలసిన అసలు విషయం ఏమిటంటే.. కమ్యూనిస్టుల సాయుధ పోరాటం ముందు నిజాం తలవంచక తప్పదని తేలిపోయాకే భారత యూనియన్ సైన్యాలు రంగప్రవేశం చేసాయి. ఎందుకంటే ఇక్కడ ప్రజలు గెలిస్తే తెలంగాణ కమ్యూనిస్టుల చేతిలోకి వెళుతుందనీ, అది రేపు తమ ఢిల్లీ కోటను కూడా ముట్టడిస్తుందనే భయం వారిది. నిజం చెప్పాలంటే ఇది యూనియన్ సైన్యాలు తెలంగాణ ప్రజల నుండి నిజాం రాజుకు కల్పించిన విమోచన. తద్వారా కమ్యూనిస్టు ఉద్యమ ప్రకంపనలు హస్తినదాకా చేరకుండా చూసుకోవడమే నాటి నెహ్రూ ప్రభుత్వ లక్ష్యం. ఈ చారిత్రక సత్యాన్ని విస్మరణకు గురిచేయడం, దానిని హిందూ ముస్లిం పోరాటంగా చిత్రించడం, తద్వారా తెలంగాణలో తన రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకోవడం నేటి మోడీ ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగమే ఈ నోటిఫికేషన్. ఇది ముమ్మాటికీ చరిత్రకు ద్రోహం చేయడమే.